Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 187 విశాఖపట్నం, 06 మే 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు

జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మనమంతా ప్రజా సేవకులమని, ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పకుండా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్పందన ,రీ సర్వే, మ్యుటేషన్లు , భూ సేకరణ , యు ఎల్ సి భూములు తదితర రెవెన్యూ అంశాలపై అర్జీవోలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు తో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కు పత్రాల బదిలీ , మ్యుటేషన కొరకు వంటి చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు ఇంత దూరం వస్తున్నారంటే మండల లెవెల్ లో తహసీల్దార్లు సరిగా పనిచేయడం లేదని అర్థమవుతోందన్నారు. స్పందన అర్జీల్లో రీ రీఓపెన్ కాకుండా పరిష్కరించి , ఈ సంఖ్య పూర్తిగా తగ్గాలని ఆయన స్పష్టం చేశారు. టూరిజం ప్రాజెక్టులకు భూమి సమస్యలు లేకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు . ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకొని జీవో నెం. 388, 301 ద్వారా పట్టాలు పొందిన లబ్ధిదారులు ప్రస్తుతం ప్రభుత్వం కల్పించిన రిజిస్ట్రేషన్ , పట్టాలో మార్పులు , చేర్పులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు . తహసిల్దార్లు సచివాలయాల ద్వారా పట్టాలు పొందినవారు, సగం డబ్బు కట్టిన వారు, ఇంకా పూర్తిగా డబ్బు కట్టని వారిని ప్రోత్సహించి ధరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. 150 చదరపు గజాల కు పైబడి యు ఎల్ సి భూములలో ఇండ్లు నిర్మించుకున్న యజమానులు ప్రభుత్వం నిర్దేశించిన రుసుములు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. జిల్లాలో ప్రజలకు సంబంధించి పెండింగ్ సమస్యలలో భూములకు సంబంధించినవి అధికంగా ఉన్నాయని, స్పందన ద్వారా వచ్చే ప్రతి అర్జీను తహసీల్దార్లు , సర్వేయర్లు , వార్డు సచివాలయ సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన అర్జీల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల యొక్క సమస్యలను అత్యంత శ్రద్ధతో పరిష్కరించి జిల్లాను ముందు వరసలో ఉంచాలని అన్నారు.

(మిగతా 2లో)

రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చు :హైకోర్టు

ఏపీలో రాజధాని అమరావతిలో ఆర్ 5 జోన్ ఏర్పాటుపై నెలకొన్న వివాదం విషయంలో ఇవాళ జగన్ సర్కార్ కు భారీ ఊరట లభించింది. రాజధాని కోసం సేకరించిన భూముల్లో ఆర్ 5 జోన్ ఏర్పాటు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం చట్ట విరుద్ధమంటూ రైతులు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తోసిపుచ్చింది. దీంతో అమరావతిలో ఇళ్ల స్థలాల కేటాయింపుకు మార్గం సుగమమైంది.

అమరావతి రాజధాని కోసం సేకరించిన భూములోని 1100 ఎకరాల్లో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పేదలకు నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద వైసీపీ సర్కార్ భూములు కేటాయించింది. అయితే రాజధాని కోసం తాము ఇచ్చిన భూముల్ని పేదల పేరుతో పంచి పెట్టడం సరికాదని రైతులు వాదించారు. ఈ మేరకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 45ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కానీ వారికి అక్కడ ఊరట దక్కలేదు.

రాజధానిలో ఆర్ 5 జోన్ ఏర్పాటు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఇప్పటికే వాదోపవాదాలు విన్న హైకోర్టు.. ఇవాళ తీర్పు ప్రకటించింది. ఇందులో హైకోర్టు తీర్పుకు లోబడి

(మిగతా 2లో)

ప్రజలకు మరింత చేరువలో రెవెన్యూ సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలకు అధిక సేవలందించేది రెవెన్యూ శాఖని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున వెల్లడించారు. సీతమ్మధార అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణ చేసిన పనులను ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కష్టపడి పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ప్రజలకు అత్యధికంగా సేవలందించేది రెవెన్యూ శాఖేనన్నారు. విశాఖపట్నం అర్జీవో కార్యాలయంనకు స్థలం గుర్తించాలని అర్జీవోకు తెలిపారు. నాలుగు హాస్టల్స్ ను రెండు కోట్ల రూపాయలతో ఆధునీకరణ చేసినట్లు చెప్పారు. ఒక హాస్టల్ భీమిలిలో ఉండగా దీనిని దివీస్ ఫార్మాస్యూటికల్ ఆధునీకరణ చేయడమైనదని, గాజువాకలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి భవనాలను (2) కోరమాండల్ ఫెర్టిలైజర్ ఆధునీకరణ చేసినట్లు వివరించారు. పరదేశిపాలెంలో ఒక వసతి భవనం ఉన్నట్లు చెప్పారు. ఈ హాస్టళ్లలో 300 మంది వరకు విద్యార్థులు ఉంటున్నట్లు పేర్కొన్నారు. అన్ని హంగులతో సుమారు 8 కోట్ల రూపాయలతో కెజిహెచ్ లో కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరణ చేసినట్లు వెల్లడించారు. అటెండెంట్లు వేచి ఉండే గదులను ఆధునీకరించినట్లు పేర్కొన్నారు. కొత్తగా నిర్మించబోయే ములాగడ, గోపాలపట్నం, మహారాణిపేట తహసీల్దార్ కార్యాలయాలకు అర్బన్ భవనం ముఖ చిత్రం, డిజైన్ చేయాలన్నారు. కార్యాలయంనకు ఆటంకం లేకుండా స్థలం ఉంటే వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తే రెవెన్యూ

సమకూరుతుందని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ హాల్, ఎఆర్ఓ, వార్డు రెవెన్యూ సచివాలయం, రికార్డు రూం, స్టాఫ్ రూం, మండల సర్వేయర్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, తదితర వాటిని ఆధునీకరణకు 5 లక్షల రూపాయలు చాలవని, సుమారు పది లక్షలు అయ్యే అవకాశం ఉందన్నారు. సీతమ్మధార తహసీల్దార్ కార్యాలయం ఆధునీకరణ చేసిన తహసీల్దార్ పి. శ్యాం ప్రసాద్ ను అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని అందరు తహసీల్దార్లు తీసుకోవాలని ఆయన సూచించారు.

(మిగతా 2లో)

ఎందుకీ ఆందోళన ?

(సూరంపూడి వీరభద్రరావు)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తూ కేంద్రప్రభుత్వం చేసిన ప్రకటనపై సుమారు ఏడాది కాలంగా కొందరు వ్యక్తులు ఆందోళన చేస్తున్నారు. ఉక్కు కర్మాగారం ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండాలని, ప్రైవేటు వ్యక్తుల చేతులలోకి వెళ్లరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా వారు కొన్ని ప్రతిపాద నలు చేసి వాటిని కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదని కూడా ఆరోపిస్తున్నారు. ఈ ఆందోళనకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, కేఏపాల్ వంటి మతాధికారులు, కొందరు జర్నలి స్టులు, వామపక్ష సంఘాలు, మద్దతునిస్తున్నట్లుగా చెబుతూ ధర్నాలు, రాస్తారోకోలు, ఇతరత్రా ఆందోళనలు చేపడుతున్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారంపై జరుగుతున్న ఆందోళనలకు సంబంధించిన వార్తలు పతికా పాఠకులకు, టీవీ వీక్షకులకు, సోషల్ మీడియా అభిమానులకు విపరీతమైన అయోమయాన్ని, తలనొప్పిని కల్గిస్తున్నాయి. ఎవరు ఏం మాట్లాడుతున్నారో, ఏం చేస్తానంటున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు.

అసలు విశాఖ ఉక్కు కర్మాగారం ఎందుకు నష్టాలలోకి వచ్చింది, అందుకు ఎవరు బాధ్యులు, ఇందులో అధికారుల పాత్ర ఏమిటి?, ఉద్యోగుల పాత్ర ఏమిటి ? నిండా మునిగే వరకు ఆందోళనకారులు ఏం చేస్తున్నారు ? ప్రభుత్వం ఎవరిపైనా ఎటువంటి చర్యలూ తీసుకోకుండా, నష్టాలకు బాధ్యులెవరో చెప్పకుండా ఎందుకు సరాసరి అమ్మకానికి పెట్టింది ? వంటి అనేక ప్రశ్నలు ప్రజలను వేధిస్తున్నాయి. నగరంలో ఆర్థికరంగ ప్రముఖులు, వాణిజ్యరంగ ప్రముఖులు, విశ్లేషకులు ఎందరెందరో ఉన్నారు. వారెవరూ ఈ వ్యవహారంపై ఎటువంటి చర్చలు జరపడం లేదు. ఎటువంటి నివేదికలు ఇవ్వడం లేదు. ఉక్కుకర్మాగారం ఎలా ఉంటే మాకేమిటి ? అమ్మితే మాకొచ్చే నష్టమేమిటి ? అమ్మకపోతే, ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉంటే ఎవరికి లాభం అనే ప్రశ్నలు కూడా చాలామంది నోట వినిపిస్తున్నాయి. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని అరిచి ఆందోళన చేసినవారంతా వృద్ధులైపోయారు. తమ వారసులకు తాము సాధించి ఇచ్చిన ఘనమైన కర్మాగారం గురించి బహుశా వారు విపులీకరించి ఉండకపోవచ్చు. అందుకే ప్రజలెవరూ ఈ ఆందోళనవైపు కన్నెత్తి చూడడం లేదు.

ఇటీవల మరొక కొత్తవాదం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. విశాఖ నగరంలో వినియోగించబడుతున్న ఉక్కు ఎంత ? అందులో విశాఖ ఉక్కు కర్మాగార ఉత్పాదన యొక్క విక్రయ శాతం ఎంత ? బయట నుండి అనగా ఇతర ప్రైవేటు ఉక్కు కర్మాగారాల నుండి విశాఖకు దిగుమతి అవుతున్న ఉక్కు ఎంత ? అనే ప్రశ్నలకు చూచాయగా వచ్చిన సమాధానం ఏమిటంటే విశాఖ ఉక్కు స్థానికంగా 30శాతం మాత్రమే కొనుగోలు చేయబడుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్మాణాలకు విశాఖ ఉక్కును మాత్రమే వినియోగించాలని ఎటువంటి నిబంధనా విధించని కారణంగా ప్రైవేటు కర్మాగారాల ఉక్కు అధికంగా వినియోగించబడుతోంది. విశాఖ ఉక్కును కొనడంలో ఆసక్తి చూపని విశాఖ ప్రజలకు ఈ కర్మాగారం ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండాలని డిమాండ్ చేసే హక్కు ఎక్కడిది అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

సుమారు పాతికేళ్ల క్రితం విశాఖ ఉక్కును బీఐఎఫ్ఆర్‌కు పరిశీలన నిమిత్తం కేంద్ర ప్రభుత్వం పంపినప్పుడు కూడా ఉక్కు కార్మికులు ఆందోళన చేశారు. అనంతరం వారంతా కష్టపడి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని లాభాలబాట పట్టించారు. మళ్లీ నష్టాలు వస్తున్నప్పుడు వారంతా ఎందుకు శ్రద్ధ తీసుకోలేదు ? ఆర్థికంగా చితికిపోయేంత వరకు ఆందోళన ఎందుకు చేపట్టలేదు ? అనే ప్రశ్నలు కూడా సామాన్యులను వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటే లాభపడే వ్యక్తులు ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు మాత్రమేనని, అదే ప్రైవేటీకరిస్తే వీరి ఆటలు సాగవని, అందుకోసమే ఆందోళన చేస్తున్నారని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ప్రశ్నలన్నింటికీ ఆందోళన కారులు సమాధానాలు చెప్పగలిగితే ఉద్యమానికి ప్రజల మద్దతు లభించవచ్చు.

స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన పూర్తిచేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో జివిఎంసి చేపట్టిన స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులలో భాగంగా, పార్టు గెస్ట్ హౌస్ సమీపాన అభివృద్ధి పరచిన రోడ్లను, ఫుట్ పాత్ లను పరిశీలించారు. అనంతరం దత్ ఐల్యాండ్ జంక్షన్ నుండి సింహపురం పార్కు హోటల్ జంక్షన్ వరకు రోడ్డు పనులను, పరిసరాలను పరిశీలించి త్వరితగతిన మిగిలిన పనులను పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజినీర్ ను కమిషనర్ ఆదేశించారు.

(మిగతా 2లో)

ఏయూ ఇంజనీరింగ్ (సెల్ఫ్‌సపోర్ట్) ఫలితాలు విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినరింగ్ కళాశాలలో నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్(సెల్ఫ్‌సపోర్ట్) కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన ఏయూఈఈటి 2023 ప్రవేశ పరీక్ష ఫలితాలను శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి విడుదల చేశారు. కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసారు. పరీక్షకు 3952 మంది దరఖాస్తు చేయగా 3542 మంది పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 3న విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కడప నగరాలలో ఏర్పాటు చేసిన 9 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించారు. ఫలితాలను ఏయూ ప్రవేశాల సంచాలకుల వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొత్తం 5 విభాగాలలో 510 సీట్లను భర్తీ చేస్తారు. త్వరలో ప్రవేశాల తేదీలను ప్రకటిస్తారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.నమత, రిజిస్ట్రార్

(మిగతా 2లో)

విశాఖ సమాచారమ్

శనివారం 06-05-2023

మనో విశ్లేషణ

మనిషిలో అహం తగ్గిన రోజు ఆప్యాయత అంటే అర్థమవుతుంది. గౌరవం పోయిన రోజు ఎదుటివారిని ఏలా గౌరవించాలో తెలుస్తుంది. నేనే , నాకేంటి అనుకుంటే చివరికి ఒక్కడిగానే ఉండి పోవాల్సి వస్తుంది. గౌరవ మర్యాదలు ఇచ్చిపుచ్చుకుంటూ ఆనందంగా ఇతరులతో కలిసి జీవించడమే మంచి జీవితం అవుతుంది.

భోగం అనే రోగానికి బలి కాకూడదు. త్యాగం అనే యోగానికి అంకితం కావాలి .

నువ్వు ఎంత మంచి తనంతో బ్రతుకుతున్నా కూడా, నువ్వు చేసే చిన్న పొరపాటు కోసం ఈ లోకం ఎదురు చూస్తూనే ఉంటుంది.

నేత్రములు జ్ఞానమయమైతే - ప్రపంచము బ్రహ్మమయము అవుతుంది .

మనం ఎలా బ్రతకాలంటే మనల్ని వదిలేసిన వారికి మనం గుర్తుకొచ్చినప్పుడల్లా ఇంత మంచి వాడిని ఎందుకు వదిలేసామా అని బాధపడేటట్లు బ్రతకాలి.

జీవితంలో నిశ్శబ్దం , చీకటి నేర్పే పాఠం చాలా లోతైనది., ఎందుకంటే నిశ్శబ్దం ఎప్పుడూ నిజాన్ని చెప్పుతుంది. చీకటి నీ అనుకున్న మనుషుల నిజస్వరూపాన్ని చూపుతుంది.

మనిషి సహనాన్ని మాత్రం ఎప్పుడూ పరీక్షించకూడదు. అది విలువైన బంధాలను దూరం చేస్తుంది.

వంద సమస్యలు వేధిస్తున్న గుండెధైర్యం అనే ఒక ఆయుధం అన్నింటికీ సమాధానం చెప్పగలదు.

ఇస్తూ ఉంటే వస్తూ ఉంటుంది..... అది జ్ఞానమైన , శక్తియినా , డబ్బుయినా..... ఏదైనా సరే ..... ఇది ప్రకృతి నియమం.

ధనం మీద ఆశ పెంగే కొద్దీ ఆరోగ్యం..., బంధాలు..... ప్రేమ..... ఆప్యాయతలు అన్ని దూరమవుతాయి.

నువ్వు మంచి వాడివా, చెడ్డ మనిషివా అనేది పక్క మనుషులకు అవసరము లేదు. వాళ్ళకి ఉన్న అవసరాన్ని బట్టి నీ క్యారక్టర్ డిస్టైడ్ చేస్తారు.

మనిషి డబ్బుంటే సుఖంగా వుంటాను అనుకొంటాడు ..... కానీ ... మనశాంతి లేనప్పుడు , అతని చేతిలో ఎంత డబ్బున్నా వృధా..... జీవితం శాశ్వతం కాదు. డబ్బు శాశ్వతం కాదు. శాశ్వతంగా నిలిచేది మన మంచితనం.

ఎంత పీల్చినా మనశాంతి పోదు. ఎంత దున్నినా నేల అరిగిపోదు. ఎంత ఊరికినా నీరు అలసి పోదు..... ఎన్ని ఫలాలు ఇచ్చినా చెట్టు గర్వపడదు. కానీ ఎప్పుడు ఎలా చనిపోతాడో తెలియని మనిషి మాత్రం కాస్తంత సంపాదించి తనంతటవాడు లేడని గర్వపడతాడు.

కుళ్ళిన పళ్లను అట్టిపెట్టుకుంటే అది మంచి పళ్లకు కూడా సోకి అన్ని చెడిపోతాయి. మనసులోని బాధ కూడా అంతే . ఎప్పటికప్పుడు తీసివేయకపోతే అది మన సంతోషాన్ని కూడా పాడుచేస్తుంది.

ప్రకంపనలు సృష్టిస్తున్న ది కేరళ స్టోరీ

ఇది కేవలం సినిమా కాదు. దేశంలో జరుగుతున్న దారుణాలపై కథనం.

సినిమా శుక్రవారం విడుదల అయింది.

అసలు ఈ సినిమా ఏంటి?

మతమార్పిడి చేయబడి ఇసిస్ కి అక్రమ రవాణా చేయబడిన అనేక వేల మంది బాలికల దుస్థితి గురించి ఈ సినిమా కథ చెపుతుంది. దీనిని సుదీప్తో సేన్ దర్శకత్వం వహించగా విపుల్ అమృతలాల్ షా నిర్మించారు.

ఇదేదో ఊహాత్మక కథనంతో తీసిన సినిమా కాదు. ఈ సమస్య ఎంత ప్రమాదమో సాక్షాత్తు కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం సీనియర్ నేత అచ్యుతానందన్ 2010లోనే ఒక మీటింగ్ లో ఈ లవ్‌జిహాద్ గురించి హెచ్చరించాడు.

ఈ మధ్య కాలంలోనే ప్రస్తుత కేరళ సిపిఎం కూడా రాష్ట్రంలో కొన్ని శక్తులు ఆడవారిని ఉగ్రవాదులుగా మారుస్తున్నారు అని ఆరోపిస్తూ కేరళలోని ఆడపిల్లలను హెచ్చరించింది.

అంతే కాదు, కేరళ చర్చ్ కూడా లవ్‌జిహాద్ ద్వారా మత మార్పిడి మరియు ఉగ్రవాద కోణంపై క్రిష్టియన్ ఆడపిల్లలను హెచ్చరించింది.

కేరళ ఇంటెలిజెన్స్ అధికారి ఒకరు ఈ విషయంపై మాట్లాడుతూ వేరే మతాల ఆడపిల్లలకు ఇసిస్ దగ్గర డిమాండ్ ఎక్కువగా వుండడానికి రెండు ముఖ్య కారణాలను చెప్పాడు.

1. కొత్తగా మతం మారిన వాళ్ళల్లో తీవ్ర మతతత్వ మానసికత ఎక్కువగా వుంటుంది. వీరికి ఇస్లాం గురించి పెద్దగా పరిచయం వుండదు కాబట్టి వారిని బ్రెయిన్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చడం ఇసిస్ వారికి సులువు.

2. స్త్రీలు అయితే వారిని సెక్స్ బానిసలుగా చేసి, పిల్లలను కనే యంత్రములుగా మార్చి వారి ద్వారా ఐసిస్ సభ్యుల సంఖ్య పెంచుకునే వెసులుబాటు కూడా ఉంది అని చెప్పాడు.

ఆ అధికారి ఇంకా ఇలా చెప్పారు.

"అందుకే ఇక్కడ ఇతర మతాల ఆడపిల్లలను మతం మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొత్తగా మతం మారడం వల్ల అందరినీ అకట్టుకోవాలనే ఆతం కొత్తగా మతం మారిన అమ్మాయిలకు వుంటుంది. అందుకని వారు చెప్పిన పనులును ఆలోచించకుండా చేసేస్తారు. ఒక సారి పూర్తిగా ములిగి పోయాక ఇక ఆ ఊబి నుండి బయటకు రావడం కష్టం అని కొందరు అమ్మాయిలను విచారించినప్పుడు బయట పడింది"లి అని అధికారి చెప్పారు.

అదీ కాక, ఒక సారి మతం మారి ఇళ్ళల్లోంచి బయటకు వచ్చిన ఆడపిల్లలు సహజంగా కుటుంబ, సంఘ బహిష్కరణకు గురి అవుతారు. అందుకే వారికి తిరిగి వెనక్కి వెళ్ళే దారులు ఉండవు కాబట్టి, శాశ్వతంగా తమ దగ్గర బానిసలుగా వుంటారని ఇతర మతాల ఆడపిల్లలు ఈ టార్గెట్ కి గురి అవుతున్నారు.

అనధికార లెక్కల ప్రకారం 2009 నుండి ఇప్పటి వరకు కేరళ నుండి హిందూ, క్రిష్టియన్ కుటుంబాలకు చెందిన సుమారు 32 వేల మంది అమ్మాయిలు ఇస్లాం మతంలోకి మార్చబడ్డారు అని కథనాలు వున్నాయి.

ఈ లవ్ జిహాద్ సమస్య ఒక కేరళ రాష్ట్రానికే పరిమితం కాదు. దేశ వ్యాప్తంగా తరుచుగా పలు కేసులు వింటున్నాం. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, బిహార్, బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాల నుండి ఎక్కువ వార్తలు స్థానిక పేపర్లలో వస్తున్నాయి.

ఈ "ది కేరళ స్టోరీ" సినిమా విడుదల తరువాత అయినా ప్రభుత్వాలు, స్వయం ప్రకటిత ఉదార హిందూ మేధావులు ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకుంటారు అని ఆశిద్దాం.

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు

మోచా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎన్ శ్రీనివాస్ మూర్తి, విశాఖపట్నం ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి , ఎడి సర్వే విజయకుమార్ , ఎస్డీసీలు తహసీల్దార్లు , ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చు :హైకోర్టు

పేదలకు అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అంగీకరించింది. రాజధాని ఏ ఒక్క వర్గానికో పరిమితం కాదని హైకోర్టు సీజే ప్రకాంత్ కుమార్ మిశ్రా వ్యాఖ్యానించారు. రాజధానిలో పేదలు ఉండకూడదంటే ఎలా అని ప్రశ్నించారు. దీనికి పిటిషనర్ల వద్ద సమాధానం లేదు. దీంతో ఆర్ 5 జోన్ పై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు తోసిపుచ్చింది.

అమరావతిలో రాజధాని ఏర్పాటు కోసం గతంలో టీడీపీ సర్కార్ సేకరించిన భూముల్ని ఇతరత్రా అవసరాల కోసం వాడేందుకు అక్కడి రైతులు అంగీకరించడం లేదు. కానీ వైసీపీ సర్కార్ మాత్రం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పటికే రాజధానిగా అమరావతి స్థానంలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తూ వైసీపీ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై ఆగ్రహంగా ఉన్న రైతులు.. ఈ నిర్ణయంపైనా న్యాయపోరాటానికి దిగారు. కానీ హైకోర్టు మాత్రం దీనికి అంగీకరించలేదు. వైసీపీ సర్కార్ నిర్ణయంపై గతంలో సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన రైతులకు అక్కడా ఊరట దక్కలేదు.

ప్రజలకు మరింత చేరువలో రెవెన్యూ సేవలు

జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నవాడే సిబ్బంది విధులపై మరింత దృష్టి సారిస్తారన్నారు. కార్యాలయాలు ఆధునీకరణకు యువత ఉన్నదని, అందుకు మంచి డిజైనులతో ఆధునీకరణ చేసుకోవచ్చున్నారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మండల కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం వలన సమస్యలతో వచ్చే ప్రజలకు సహకారం అందించడం వలన ప్రజలకు మరింత చేరువ కావచ్చున్నారు. రీ సర్వే, స్పందన పై దృష్టి సారించాలన్నారు. స్పందనకు వచ్చే అర్జీ దారులు పెట్టుకున్న సమస్యలపై అర్జీ దారులకు అర్థవంతంగా, సంతృప్తికరంగా వివరించాలన్నారు. ఈ విధంగా చేసిన నాడే రెవెన్యూ పై ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని చెప్పారు. రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని ఆయన కోరారు. సిబ్బందికి ఆరోగ్య తనిఖీలు ఉంటాయన్నారు. అంతా ఒక కుటుంబంగా ఉండాలని తెలిపారు. 4 హాస్టళ్లల్ను కూడా ఆధునీకరించనిట్లు వివరించారు. అందులో పేద ప్రజలు సంతోషంగా ఉంటూ చదువుకుంటున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్, జి-20 పంట కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వివిధ సేవలు అందించినందుకు ఈ నెల 8వ తేదిన జరుగబోయే కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అవార్డు అందుకోబోతున్నట్లు వివరించారు.

భీమిలి ఆర్డీఓ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నవాడే విధులపై మరింత దృష్టి సారించవచ్చున్నారు. విశాఖపట్నం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ పనిచేసే చోట మంచి ఆహ్లాదకరంగా ఉన్నవాడే ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ఆశించిన ప్రగతికి దోహదపడుతుందన్నారు. రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు త్రినాథ్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో జిల్లాలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాలు ఆధునీకరణ చేసుకునేందుకు సంబంధిత తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం భీమిలి, మహారాణిపేట, ములాగాడ, గాజువాక, గోపాలపట్నం, పెందుర్తి, పెదగంట్యాడ, ఆనందపురం, పద్మనాభం, విశాఖపట్నం రూరల్, విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలు ఆధునీకరణకు ఐదేసి లక్షల రూపాయలు చొప్పున తహసీల్దార్లకు కలెక్టర్ అందజేశారు. భీమిలి ఆర్డీఓ కార్యాలయానికి 25 లక్షల రూపాయలు ఆర్డీఓ భాస్కర్ రెడ్డికి చెక్కులను అందజేశారు. అనంతరం విశాఖపట్నం అర్బన్ తహసీల్దార్ పి. శ్యాం ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. కార్యాలయాన్ని బాగా ఆధునీకరణ చేసినందుకు తహసీల్దార్ శ్యాం ప్రసాద్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉప కలెక్టర్లు ఎస్. డి. అనిత, రామలక్ష్మి, సత్య పద్మ, డి. ప్రమీలగాంధి, కలెక్టరేట్ ఏవో కె. ఈశ్వరరావు, తహసీల్దార్లు కె. వేణుగోపాల్, ఆనందరావు, వీరభద్రరావు, పాల్ కిరణ్, కె. జయ, ఆనంద్ కుమార్, రమాదేవి, ఉప తహసీల్దార్లు ఎం. చేతన్ కుమార్, చైతన్య, రాజేష్, రవి కృష్ణ, తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పనులను త్వరితగతిన పూర్తిచేయండి

అనంతరం 20వ వార్డు నందు చిన్న వాల్తేరు స్మార్ట్ సిటీ స్కూల్ సమీప విదులలో పర్యటిస్తూ రోడ్లపై వ్యర్థాలను గమనింది, నిత్యం వ్యర్థాలను సేకరించే క్లాప్ వాహనాల ద్వారా పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను సేకరిస్తున్నవో, లేనిదీ అక్కడ నివాసితులను అడిగి తెలుసుకున్నారు. ఆ పరిసరాలలో నిత్యం రోడ్లు పరిశుభ్ర పరచాలని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు పారవేయకుండా అక్కడ నివాసితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ ను కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ వినయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ నూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ ఇంజనీరింగ్ (సెల్ఫ్‌సపోర్ట్) ఫలితాలు విడుదల

ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు, సహాయ సంచాలకులు సి.వి నాయుడు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

ర్యాంకర్లు వీరే.....

ప్రవేశ పరీక్షలో విద్యార్థుల సాధించిన ర్యాంక్ ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను కొద్దిరోజుల్లో విడుదల చేస్తారు. ప్రవేశ పరీక్షలో కడలి తేజశ్వి (విశాఖ) మెదటి ర్యాంక్‌ను, రెడ్డి జ్యోతి భాస్కర్ (శ్రీకాకుళం) రెండవ ర్యాంక్, దువ్వి నక్షత్ర మానస (గుంటూరు) మూడవ ర్యాంక్, జి.కిషోర్ (విశాఖ) నాల్గవ ర్యాంక్, జి.ఎస్ చంద్రశేఖర్ (పశ్చిమగోదావరి) ఐదవ ర్యాంక్‌లను సాధించారు.

పంచాంగం

శనివారం 06-05-2022
శోభాకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయనం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : బ. పాడ్యమి రా. 09.44
నక్షత్రం : విశాఖ రా. 09.38 వ.
వర్జ్యం : రా. 01.33 ల 03.07 వ.

శుక్రవారం టౌన్ ప్లానింగ్ "స్పందన"కు 8 ఫిర్యాదులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలో ఉన్న 8 జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో అదికంగా వస్తున్న ఫిర్యాదులు నేపద్యంలో జివియంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఫిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "స్పందన" కార్యక్రమాన్ని జివిఎంసి నిర్వహించడమైనది. ఈ "స్పందన" లో పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో డిసిపిలు, ఎసిపిలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, డబ్ల్యూఎఐఆర్ఎస్ సిబ్బంది పాల్గొని వినతులను స్వీకరించగా జోన్ 4-02, జోన్ 5 -03, జోన్6-01, జోన్ 8 %--% 02, మొత్తం-08 ఫిర్యాదులు అందినట్లు కమీషనర్ ఒక ప్రకటన లో తెలియజేసారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధి లో ఉన్నటువంటి 8 జోన్లలో ఎటువంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి ఫిర్యాదుల గురించి తెలియ జేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ 1800 4250 0009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఫోన్ నెంబర్ : 81878 97569" కు వారి యొక్క మొబైల్ నుండి తమ ఫిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డు నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్స్ యాప్ పంపిన యెడల వాటిని సంబంధిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపట్టబడునని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడమైనది.

విద్యుత్ కోతల నుండే కాకుండా
విద్యుత్ ఛార్జీల నుంచి కూడా ఉపశమనం

- మీకు కావల్సిన విద్యుత్‌ను మీ ఇంటి వద్ద మీరే ఉత్పత్తి చేసుకోండి.
- సగం ఛార్జీలకే హాయిగా నిరంతరాయంగా విద్యుత్‌ను వినియోగించుకోండి.
- మీకు అందుబాటులో ఇప్పుడు అతి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సౌర విద్యుత్ ఉత్పాదన పలకలు మేము ఏర్పాటు చేస్తాం.

ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్.

గణేష్ కోలని, శ్రీనివాస్ నగర్, విశాఖపట్నం. సెల్ : 93470 52341 (వాట్సప్) veera2k6@gmail.com

మీకు అందుబాటులోకి తీసుకువస్తున్న వారు

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక, విశాఖపట్నం.

సెల్ : 93939 49345 మరియు 82475 26179

ప్రకృతిలో అన్నింటికన్నా విలువైనది సూర్యకాంతి. ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు మానవాళికి సూర్యకాంతి ద్వారా విటమిన్ డి ప్రసాదిస్తున్నాడు. ఆరోగ్యంతో బాటు మన ఇంటిలో నిత్యం వెలుతురు అవసరం. మీ యొక్క విద్యుత్ వరికరాలు ఆటంకం లేకుండా నిరంతరాయంగా పనిచేయడానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా సౌరశక్తిని ఉపయోగించి మీ ఇంటి వద్ద మీరే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీకు నేరుగా ఇచ్చే సబ్సిడీని కూడా వినియోగించుకోవచ్చు. వాణిజ్య అవసరాలకు ప్రభుత్వం వసూలు చేస్తున్న ఛార్జీలలో సగం ధరకే మీకు మీ విద్యుత్ లభిస్తుంది.

విద్యుత్ ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం, నైపుణ్యం కలిగి ఉండడమే కాకుండా అనేక ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించిన ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో విశాఖ సమాచారమ్ మార్కెటింగ్ ఒప్పందం చేసుకుంది. గ్రామ గ్రామాన విశాఖ సమాచారమ్ ప్రతినిధులు మీకు అందుబాటులో ఉండి 25 ఏళ్ల మన్నిక గల ఈ సొంత సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా కలదు.

The District Co-Operative Central Bank Ltd., Nagamallithota Jn., KAKINADA.

Profit and Loss Account for the period Ended 31st March, 2023

Particulars	Schedule No.	As on 31.3.2023 (Current Year)	As on 31.3.2022 (Previous Year)
I INCOME			
Interest Earned	13	2,632,607.679	2,765,346,301
Other Income	14	98,381,581	48,739,109
Reserves Withdrawn		201,856,835	
TOTAL		**2,932,846,095**	**2,814,085,410**
II EXPENDITURE			
Interest Expended	15	2,320,993,369	2,160,859,209
Operating Expenses	16	510,662,124	466,661,755
Provisions and Contingencies		94,629,580	144,182,875
TOTAL		**2,926,285,073**	**2,771,703,839**
Share of earnings / Loss in Associates	0	0	
Consolidated Net Profit / (Loss) for the year before deducting Minorities interest		6,561,023	42,381,571
Less : Minorities' Interest	0	0	
Consolidated Profit / (Loss) for the year attributable to the group		6,561,023	42,381,571
Add : Brought forward consolidated Profit / (Loss) attributable to the group	0	0	
III APPROPRIATIONS			
Transfer to statutory reserves			21,190,786
Transfer to other reserves (Annexure-2)			21,190,785
Transfer to Government / Proposed Dividend			0
Balance carried over to consolidated Balance Sheet			0
TOTAL			**42,381,571**

This is the Profit and Loss Account referred to in our report of even date.

BALANCE SHEET AS ON 31.3.2023

S.No.	Particulars	Schedule	As on 31.3.2023 (Current Year)	As on 31.3.2022 (Previous Year)
1.	Capital	1	2,721,718,519	2,381,976,306
2.	Reserves and Surplus	2	2,662,951,898	2,972,585,126
3.	Minority Interest	2A	0	0
4.	Deposits	3	14,652,610,967	15,287,872,994
5.	Borrowings	4	26,725,407,171	23,627,768,437
6.	Other Liabilities and Provisions	5	1,533,237,819	1,272,602,748
	TOTAL		**48,295,924,374**	**45,542,805,611**
	ASSETS			
1.	Cash and Balances with Reserve Ban of India	6	403,548,152	429,183,837
2.	Balances with Banks and Money at call and Short Notice	7	2,962,857,370	3,303,860,208
3.	Investments	8	3,986,975,303	3,768,887,120
4.	Advances	9	39,089,283,524	34,407,936,286
5.	Fixed Assets	10	1,572,102,745	1,615,050,950
6.	Other Assets	11	281,157,280	2,017,887,210
7.	Goodwill on Consolidation		0	0
TOTAL			**48,295,924,374**	**45,542,805,611**
1.	Contingent Liabilities	12	25,211,717	8,682,129
2.	Bills for Collection		0.00	0.00

This is the Balance Sheet referred to in our Report of even date.

ANNEXURE NO. 13

ACCOUNTING POLICIES:

1. **Basis of preparation**
1. The accompanying financial statements have been prepared under the historical cost convention. They confirm to Generally Accepted Accounting Principles (GAAP) in India, which comprise the statutoryprovisions, guidelines of regulatory authorities, Reserve Bank of India (RBI)/NABARD, and the practice prevalent in the Banking industry in India.
2. **Use of Estimates**
1. The Preparation of financial statements requires the management to make estimates and assumptions considered in the reported amount of assets and liabilities (including contingent liabilities) as of the date of the financial statements and the reported income and expenses during the year. Management believes that the estimates used in the preparation of the financial statements are prudent and reasonable. Future results could differ from these estimates. Any revision to the accounting estimates is recognized prospectively in the current and future years.
3. **Revenue recognition**
1. Interest income is recognized in the Profit and Loss Account as it accrues except (i) Income from Non-performing Assets (NPA's), comprising of advances, loans and investments, which is recognized upon realization, as per the prudential norms prescribed by the RBI (hereafter referred to as Regulatory Authority)
2. All other commission and fee income and other miscellaneous income are accounted for an accrual basis.
3. Dividend is accounted for on the basis of actual Receipt.
4. Locker rent is accounted for on receipt basis.
5. Interest receivable on loans and advances given and on investments accounted for on accrual basis only.
4. **Investments**
Investments are classified into the following three groups:
1. Investments in Government Securities (SLR Investment)
2. Fixed Deposits with APCOB.
3. Investments in shares with cooperatives & other than Cooperatives
4. Fixed Deposits with Other BanksandInvestment in Mutual Funds
5. **Loans / Advances and Provisions thereon**
1. Loans and Advances are classified as performing and non-performing, based on the guidelines issued by the RBI/ NABARD.
2. In addition to the specific provision on NPAS', general provision are also made for standard assets as per the extant guidelines prescribed by the RBI.
3. In majority of the cases confirmations are not received for the loans & Advances and also loans and advances pertaining to more than 10 years are also included under this head and some of which are unsecured.
6. **Fixed assets and Depreciation**
1. Fixed Assets are shown at original value less depreciation to date.
2. Cost includes cost of purchase and all expenditure such as site preparation, installation costs and professional fees incurred on the asset before it is put to use. Subsequent expenditure incurred on assets put to use is capitalized only when it increases the future benefits from such assets or their functioning capability.
3. Depreciation is provided on the written down value method at the rates shown hereunder

Buildings	10%	Furniture (including solar panels)	10%		
Fixtures and Fittings	15%	Computers	33.33%		
Common Assets with APCOB Computers (Straight line Method)	33.33%	Motor vehicles	15%		
Electrical Machinery	15%				

4. Depreciation is charged case-wise.
7. **Investments**
Investments under Held to Maturity are carried at Acquisition cost. The premium/discount at the time of acquisition is amortized over the period of remaining maturity period. Investment in Equity are recognized and measured at cost.
8. **Government Grants**
Government Grants which are capital in nature and Capitalized at actual value and Grant recognized is shown under Reserves and Surplus.

NOTES TO ACCOUNTS FOR THE YEAR 2022-23

(As per guidelines issued by Reserve Bank of India in letter No. RBI/DOR.2021-22/83, DOR.ACC.REC.NO.45/21.04.018/2021-22 dated August 30, 2021)

1. Regulatory Capital

a) Composition of Regulatory Capital (Amount in ¹ lakhs)

Sr.No.	Particulars	Current Year	Previous Year
i)	Common Equity Tier 1 capital (CET 1)/ Paid up sharecapital and reserves (net of deductions, if any)	31231.79	22677.27
ii)	Other Tier 1 capital	0.00	0.00
iii)	Tier 1 capital (i + ii)	31231.79	22677.27
iv)	Tier 2 capital	7897.30	6915.45
v)	Total capital (Tier 1+Tier 2)	39119.09	29592.72
vi)	Total Risk Weighted Assets (RWAs)	371309.40	339018.56
vii)	Paid-up share capital and reserves as percentage of RWAs	8.41	6.69
viii)	Tier 1 Ratio (Tier 1 capital as a percentage of RWAs)	8.41	6.69
ix)	Tier 2 Ratio (Tier 2 capital as a percentage of RWAs)	2.12	2.04
x)	Capital to Risk Weighted Assets Ratio (CRAR) (TotalCapital as a percentage of RWAs)	10.54	8.73
xi)	Percentage of the shareholding of a) Government of India	0.00	0.00
xii)	Amount of paid-up equity capital raised during the year	3397.41	1585.68
xiv)	Amount of Tier 2 capital raised during the year, of which a) Perpetual Cumulative Preference Shares	0.00	0.00
	b) Redeemable Non-Cumulative Preference Shares	0.00	0.00
	c) Standard Assets Provision, Revaluation Reserve etc.	971.85	3591.82

b) Draw down from Reserves

The Bank had withdrawn the following reserves during the current year 2022-23.

S. No	Particulars of Reserves withdrawn	Amount withdrawn (Amount in Rs.)
1	Surplus CDR Withdrawn	19,99,55,450
2	Surplus Reserve for Interest due from societies under liquidation Withdrawn	7,99,222
3	Surplus Coop. Development fund Withdrawn	5,02,793
4	Surplus Coop. Education fund withdrawn	5,035
5	Surplus Members Education withdrawn	36
6	Surplus reserves for shares in other than cooperatives withdrawn	1,000
7	Surplus Reserve for misappropriation of funds in FD loans at Korukonda branch Withdrawn	3,33,000
8	Surplus Reserve for misappropriation of funds in savings bank accounts at korukonda branch Withdrawn	1,34,000
9	Surplus Reserve for Set Off lands Withdrawn	37,723
10	Surplus Provision for Branch Adjustment a/c Withdrawn	88,576
	TOTAL	**20,18,56,835**

2. ASSET LIABILITY MANAGEMENT

a) Maturity pattern of certain items of assets and liabilities
The Bank is not having System (CBS) generated maturity pattern of Certain items of assets and liabilities.

b) Liquidity coverage ratio (LCR) : (Not Applicable to Co-operative Banks)

3. INVESTMENTS

a) Composition of Investment Portfolio s(Amount in ¹ lakhs)

Investments in Current Year	Govern ment Securities	Approved Securities	Shares	Bonds of PSUs	Others	Total invest ments	Govern ment securities	Approved Securities	Shares	Bonds of PSUs	Others	Total Investments
PERMANENT												
Gross	28690.58	0.00	9794.83	0.00	1266.73	39752.13	27187.35	0.00	9195.83	0.00	1193.52	37576.70
Less: Provision for non performing investments (NPI)	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Net	**28690.58**	**0.00**	**9794.83**	**0.00**	**1266.73**	**39752.13**	**27187.35**	**0.00**	**9195.83**	**0.00**	**1193.52**	**37576.70**
CURRENT												
Gross	0.00	0.00	0.00	0.00	117.62	117.62	0.00	0.00	0.00	0.00	112.17	112.17
Less: Provision for depreciation and NPI	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Net	**0.00**	**0.00**	**0.00**	**0.00**	**117.62**	**117.62**	**0.00**	**0.00**	**0.00**	**0.00**	**112.17**	**112.17**
Total Investments	28690.58	0.00	9794.83	0.00	39869.75	39869.75	27187.35	0.00	9195.83	0.00	112.17	37688.87
Less: Provision for non-performing investments	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Less: Provision for depreciation and NPI	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Net	**28690.58**	**0.00**	**9794.83**	**0.00**	**39869.75**	**39869.75**	**27187.35**	**0.00**	**9195.83**	**0.00**	**112.17**	**37688.87**

b) Movement of Provisions for Depreciation and Investment Fluctuation Reserve (Amount in Rs.)

Particulars	Current Year	Previous Year
i) Movement of provisions held towards depreciation oninvestments		
a) Opening balance	1000.00	1000.00
b) Add: Provisions made during the year	0.00	0.00
c) Less: Write off / write back of excess provisionsduring the year	1000.00	1000.00
d) Closing balance	0.00	0.00
ii) Movement of Investment Fluctuation Reserve		
a) Opening balance	927148.00	283081.00
b) Add: Amount transferred during the year	4238156.00	644067.00
c) Less: Drawdown	0.00	0.00
d) Closing balance	5165304.00	927148.00
iii) Closing balance in IFR as a percentage of closing balance of investments in AFS and HFT/Current category	0.00	0.00

Note: There are no investments under AFS and HFT /current category

c) Sale and transfers to/from HTM category/ Permanent category
[Not Applicable to Co-operative Banks]

d) Non-SLR investment portfolio

i) Non-performing non-SLR investments

The NON-SLR Investment position is furnished hereunder. There are no non-performing Investments. (Amount in ¹ lakhs)

Sr.No.	Particulars	Current Year	Previous Year
a)	Opening balance	10501.52	8252.94
b)	Additions during the year since 1st April	19657.74	2466.83
c)	Reductions during the above period	18960.08	218.25
d)	Closing balance	11179.18	10501.52
e)	Total provisions held	0.00	0.00

ii) Issuer composition of non-SLR investments (Amount in ¹ lakhs)

Sr.No.	Issuer	Amount	Extent of PrivatePlacement	Extent of Below Investment Grade	Extent of Securities Securities	Extent of Unrated
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)

		Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year
a)	PSUs	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
b)	FIs	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
c)	Banks	11179.18	10501.52	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
d)	Private Corporates	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
e)	Subsidiaries / JointVentures	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
f)	Others	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
g)	Provision held towards depreciation	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	Total	11179.18	10501.52	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00

e) Repo transactions (in face value terms) (Amount in ¹ lakhs)

	Minimum outstanding during the year	Maximum outstanding during the year	Daily average outstanding during the year	Outstanding as on March31
i) Securities sold under repo				
a) Government securities	0.00	0.00	0.00	0.00
b) Corporate debt securities	0.00	0.00	0.00	0.00
c) Any other securities	0.00	0.00	0.00	0.00
ii) Securities purchased underreverse repo				
a) Government securities	0.00	0.00	0.00	0.00
b) Corporate debt securities	0.00	0.00	0.00	0.00
c) Any other securities	0.00	0.00	0.00	0.00

4. ASSET QUALITY

a) Classification of advances and provisions held (Amount in ¹ lakhs)

	Standard Total Standard Advances	Non – Performing Sub - Standard	Doubtful	Loss	Total Non-Performing Advances	Total
Gross Standard Advances and NPAs						
Opening Balance	324714.53	8464.16	8820.91	2079.76	19364.83	344079.36
Add: Additions during the year	273537.48	2052.81	818.50	1442.00	4313.31	277850.79
Less: Reductions during the year	222542.19	2759.42	4735.79	0.00	7495.12	231037.31
Closing balance	374709.82	7757.55	4903.71	3521.76	16183.02	390892.84
Reductions in Gross NPAs due to:						
i) Upgradation	0.00	0.00	0.00	0.00	0.00	0.00
ii) Recoveries (excluding recoveries from upgraded accounts)	0.00	2759.42	4454.06	0.00	7213.48	230755.67
iii) Technical/ Prudential Write-offs	0.00	0.00	0.00	0.00	0.00	0.00
iv) Write-offs other than those under (iii) above	0.00	0.00	281.64	0.00	281.64	281.64
Provisions (excluding Floating Provisions)						
Opening balance of provisions held	811.78		6394.00		6394.00	0.00
Add: Fresh provisions made during the year	353.64		447.63		447.63	0.00
Less: Excess provision reversed/ Write-off loans	0.00		281.64		281.64	0.00
Closing balance of provisions held	1165.42		6559.99		6559.99	0.00
Net NPAs						
Opening Balance	0.00		12970.81		12970.81	0.00
Add: Fresh additions during the year	0.00		0.00		0.00	0.00
Less: Reductions during the year	0.00		3347.80		3347.80	0.00
Closing Balance	0.00		9623.01		9623.01	0.00

Note: The Bank had written off Chronic NPA Accounts(under D2 and D3 Category) under CMEV, CERP, EPADB loans etc., of Rs. 281.64 lakhs during the current year 2022-23.

Floating Provision: (Amount in ¹ lakhs)

	Standard Total Standard Advances	Non – Performing Sub - Standard	Doubtful	Loss	Total Non-Performing Advances	Total
Provisions						
Opening Balance	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Add: Additional provisions made during the year	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Less: Amount drawn down during the year	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Closing balance of floating provisions	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Technical write-offs and the recoveries made thereon	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Opening balance of Technical/ Prudential written-off accounts	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Add: Technical/ Prudential write-offs during the year	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Less: Recoveries made from previously technical/ prudential written-offaccounts during the year	0.00	0.00	0.00	0.00	0.00	0.00
Closing balance	0.00	0.00	0.00	0.00	0.00	0.00

Ratios(in per cent)	Current Year	Previous Year
Gross NPA to Gross Advances	4.14%	5.63%
Net NPA to Net Advances	2.50%	3.84%
Provision coverage ratio	40.54%	33.02%

b) Sector-wise Advances and Gross NPAs (Amount in ¹ lakhs)

Sr.No.	Sector	Outstanding Total Advances	Current Year Gross NPAs	Percentage Gross NPAs to Total Advances in that sector	Outstanding Total Advances	Previous Year Gross NPAs	Percentage Gross NPAs to Total Advances in that sector
i)	Priority Sector	222316.89	10659.60	4.79%	196612.27	14511.35	7.39%
a)	Agriculture and allied activities	0.00	0.00	0.00	0.00	0.00	0.00
b)	Advances to industries sector eligible as priority sector lending	0.00	0.00	0.00	0.00	0.00	0.00
c)	Services	0.00	0.00	0.00	0.00	0.00	0.00
d)	Personal loans	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	Subtotal (i)	222316.89	10659.60	4.79%	196612.27	14511.35	7.39%
ii)	Non-priority Sector						
a)	Agriculture and allied activities	167689.68	5519.71	3.29%	146908.26	4846.63	3.30%
b)	Industry	0.00	0.00	0.00	0.00	0.00	0.00
c)	Services	0.00	0.00	0.00	0.00	0.00	0.00
d)	Personal loans	866.27	3.71	0.42%	558.83	6.85	1.22%
	Sub-total (ii)	168575.95	5523.42	3.28%	147467.09	4853.48	3.29%
	Total (i + ii)	390892.84	16183.02	4.14%	344079.39	19364.83	5.63%

c) Overseas assets, NPAs and revenue: (Not Applicable to Co-operative Banks)

d) Particulars of resolution plan and restructuring
i) Particulars of resolution plan :(Not Applicable to Co-operative Banks)
ii) Details of accounts subjected to restructuring
Note: The Bank had not restructured loans during the year 2022-23

e) Divergence in asset classification and provisioning (Amount in ¹ lakhs)

Sr.	Particulars	Amount
1.	Gross NPAs as on March 31, 2022 as reported by the bank	19364.83
2.	Gross NPAs as on March 31, 2022 as assessed by Reserve Bankof India/NABARD	26278.75
3.	Divergence in Gross NPAs (2-1)	6914.92
4.	Net NPAs as on March 31, 2022 as reported by the bank	12970.83
5.	Net NPAs as on March 31, 2022 as assessed by Reserve Bank ofIndia/NABARD	19885.75
6.	Divergence in Net NPAs (5-4)	6914.92
7.	Provisions for NPAs as on March 31, 2022 as reported by theBank(made)	6394.00
8.	Provisions for NPAs as on March 31, 2022 as assessed byReserve Bank of India/ NABARD(required)	8094.21
9.	Divergence in provisioning (8-7)	1700.21
10	Reported Net Profit before Provisions and Contingencies for the yearended March 31, 2022	424.08
11.	Reported Net Profit after Tax (PAT) for the year ended March 31,2022	423.82
12.	Adjusted (notional) Net Profit/Loss after Tax (PAT) for the year endedMarch 31, 2022 after considering the divergence in provisioning	(-)4875.50

f) Disclosure of transfer of loan exposures
The Bank had not transferred/acquired loans through assignment/novation and loan participation.

g) Fraud accounts
The details of number and amount of frauds as well as the provisioning thereon is given below.

	Current year	Previous year
Number of frauds reported	8	1
Amount involved in fraud (¹ lakhs)	2913.40	2283.00
Amount of provision made for such frauds (¹ lakhs)	2426.66	2307.00
Amount of Unamortised provision debited from 'otherreserves' as at the end of the year (¹ lakhs)	0.00	0.00

Note: The Bank had withdrawn provision of Rs.17.34 lakhs during the year 2022-23 as the fraud case of Rs.17.34 lakh in Amalapuram Branch was closed.
The Concurrent Auditor of the Bank in their report dated 30/12/2022, certified that out of total fraud of Rs. 735.53 lakhs in Yelesawaram Branch, an amount of Rs. 633.01 lakhs was recovered, leaving a balance of Rs. 102.52lakhs and hence the Bank had made provision of Rs. 103.65 as at the end of current year 2022-23 i.e. on 31.03.2022.

h) Disclosureunder Resolution Framework for COVID-19- related Stress.
The Bank had disbursed loans of Rs.67.63 lakhs to 1144 individuals under Jaganannathodu scheme of Government Of Andhra Pradesh.Of which, 306 accounts of Rs.25.33 lakhs became NPA as on 31.03.2023.
Further, the Bank had disbursed loans of Rs.482.45 lakhs to 4260 individuals under PM Swanidhi scheme of Government Of India.Of which, 2996 loans of Rs.172.10 lakhs became NPA as on 31.03.2023.
The Bank had not implemented any Resolution Plan for these loans.

5. EXPOSURES

a) Exposure to real estate sector : The Bank had not sanctioned any loans under real estate sector.
b) Exposure to capital market : The Bank is having nil exposure to capital market in both current and previous years.
c) Risk category-wise country exposure : (Not applicable to Cooperative Banks)
d) Unsecured advances : The Bank had not provided advances against intangible securities such as charge over the rights, licenses, authority, etc.,
e) Factoring exposures : The Bank is having nil exposure under factoring.
f) Intra-group exposures : (Not applicable to Cooperative Banks)
g) Unhedged foreign currency exposure : (Not applicable to Cooperative Banks)

h) Exposure of RCBs

Sr.No	Exposure to	Current year Gross Exposure (¹ lakhs)	Current year Advances (¹ lakhs)	Current year Out of which gross non-performing advances	Previous Year Gross Exposure (¹ lakhs)	Previous Year Advances (¹ lakhs)	Previous Year Out of which gross non-performing advances (¹ lakhs)
1.	Primary Agricultural Credit Societies (PACs) - on lending	316122.16	316122.16	11541.02	283779.44	283779.44	15456.88
2.	PACs - other exposure	0.00	0.00	0.00	0.00	0.00	0.00
3.	Other credit societies	209.38	209.38	28.01	365.37	365.37	12.49
4.	Other non-credit co-operative societies	0.00	0.00	0.00	0.00	0.00	0.00
5.	Companies	0.00	0.00	0.00	0.00	0.00	0.00
6.	Public Sector Undertakings	0.00	0.00	0.00	0.00	0.00	0.00

6. CONCENTRATION OF DEPOSITS, ADVANCES, EXPOSURES AND NPAS

a) Concentration of deposits (Amount in ¹ lakhs)

Particulars	Current Year	Previous Year
Total deposits of the twenty largest depositors	1477.39	498.41
Percentage of deposits of twenty largest depositors to totaldeposits of the bank	1.01	0.33

b) Concentration of advances (Amount in ¹ lakhs)

Particulars	Current Year	Previous Year
Total advances to the twenty largest borrowers	770.15	849.00
Percentage of advances to twenty largest borrowers to totaladvances of the bank	0.20%	0.25%

c) Concentration of exposures (Amount in ¹ lakhs)

Particulars	Current Year	Previous Year
Total exposure to the twenty largest borrowers/customers	770.15	849.00
Percentage of exposures to the twenty largest borrowers/customers to the total exposure of the bank on borrowers/customers	0.20%	0.25%

d) Concentration of NPAs (Amount in ¹ lakhs)

	Current Year	Previous Year
Total Exposure to the top twenty NPA accounts	725.02	810.58
Percentage of exposures to the twenty largest NPA exposureto total Gross NPAs.	4.48%	4.19%

7. DERIVATIVES
The Bank had not entered into any transactions in derivatives in the current and previous years.

8. Disclosures relating to securitisation : (Not applicable to Cooperative Banks)

9. Off balance sheet SPVs sponsored (which are required to be consolidated as per accounting norms)
(Not applicable to Cooperative Banks)

10. Transfers to Depositor Education and Awareness Fund (DEA Fund) (Amount in ¹ lakhs)

Sr.No.	Particulars	Current Year	Previous Year
i)	Opening balance of amounts transferred to DEA Fund	66.83	58.72
ii)	Add: Amounts transferred to DEA Fund during the year	170.79	8.11
iii)	Less: Amounts reimbursed by DEA Fund towards claims	0.00	0.00
iv)	Closing balance of amounts transferred to DEA Fund	**237.62**	**66.83**

11. DISCLOSURE OF COMPLAINTS

a) Summary information on complaints received by the bank from customers and from the Offices of Ombudsman

Sr.No	Particulars	Previous year	Current year
	Complaints received by the bank from its customers		
1.	Number of complaints pending at beginning of the year	0	0
2.	Number of complaints received during the year	2	5
3.	Number of complaints disposed during the year	2	5
	3.1. Of which, number of complaints rejected by the bank	0	0
4.	Number of complaints pending at the end of the year	0	0
	Maintainable complaints received by the bank from Office of Ombudsman		
5.	Number of maintainable complaints received by the bankfrom Office of Ombudsman	0	0
	5.1. Of 5, number of complaints resolved in favour of the bankby Office of Ombudsman	0	0
	5.2 Of 5, number of complaints resolved throughconciliation/mediation/ advisories issued by Office Ombudsman	0	0
	5.3 Of 5, number of complaints resolved after passing ofAwards by Office of Ombudsman against the bank	0	0
6.	Number of Awards unimplemented within the stipulatedtime (other than those appealed)	0	0

b) Top five grounds of complaints received by the bank from customers

Grounds of complaints (i.e.,) complaints relating to	Number of complaints pending at the beginning of the year	Number of complaints received during the year	% increase decrease in the number of complaints received over the previous year	Number of complaints pending at the end of the year	Of 5 Number of complaints pending beyond 30 days
1	2	3	4	5	6
			Current Year		
ATM/DEBIT cards	0	2	100%	0	0
Loans	0	3	100%	0	0
Ground - 3					
Ground - 4					
Ground - 5					
Others					
Total					
			Previous Year		
Loans	0	1	100%	0	0
Misc.	0	1	100%	0	0
Ground - 3					
Ground - 4					
Ground - 5					
Others					
Total					

12. Disclosure of penalties imposed by the Reserve Bank of India
The RBI levied penalty of Rs.15,675/- on the Bank in view of default in maintenance of CRR for one day i.e., on 02.01.2023 and the Bank had paid the same on 06.04.2023.

13. Disclosures on remuneration : (Not applicable to Cooperative Banks)

14. OTHER DISCLOSURES

a) **Business ratios**

	Particulars	Current Year	Previous Year
i)	Interest Income as a percentage to Working Funds	5.80%	6.54%
ii)	Non-interest income as a percentage to Working Funds	0.33%	0.22%
iii)	Cost of Deposits	6.04%	6.73%
iv)	Net Interest Margin	0.58%	1.34%
v)	Operating Profit as a percentage to Working Funds	0.22%	0.44%
vi)	Return on Assets	5.99%	7.12%
vii)	Business (deposits plus advances) per employee (in ¹ lakhs)	1417.99	1552.28
viii)	Profit per employee (in ¹ lakhs)	0.17	1.32

b) Bancassurance business
The Bank had not earned income towards Commission on Insurance business during the year 2022-23

c) Marketing and distribution : The Bank had not earned any income under marketing and distribution business.

d) Disclosure regarding Priority Sector Lending Certificates (PSLCs)
The Bank had not sold or purchased any PSLCs during the current year.

e) Provisions and contingencies (Amount in ¹ lakhs)

Provision debited to Profit and Loss Account	Current Year	Previous Year
i) Provisions for NPI	0.00	0.00
ii) Provision towards NPA	360.00	542.43
iii) Provision made towards Income tax	0.00	0.00
iv) Other Provisions and Contingencies (with details)		
a. Standard assets provision	353.64	127.34
b. Provision for frauds in Yelesawaram Branch	103.65	0.00
c. Provision for sundry debtors	0.00	827.95

f) Implementation of IFRS converged Indian Accounting Standards (Ind AS) : (Not applicable to Cooperative Banks)

g) Payment of DICGC Insurance Premium (Amount in ¹ lakhs)

Sr.No.	Particulars	Current Year	Previous Year
i)	Payment of DICGC Insurance Premium	199.46	197.48
ii)	Arrears in payment of DICGC premium	0.00	0.00

h) Disclosure of facilities granted to directors and their relatives
The Bank had sanctioned direct loans to Bank's Directors and their relatives as detailed hereunder. (Amount in ¹ lakhs)

S.No	Name of the Director and their relatives	Relation	Purpose of Direct Loan (SAO / STO / LT / Other Loans	Date of Sanction	Amount Sanctioned	Outstanding amount as on 31.03.2023	NPA Status
1	P. Soma Raju	Self	Sahakara Mortgage Loan	01.09.2022	25.00	22.81	Performing Asset
2	P. Nooka Ratnam	Wife	ST – Others	29.03.2023	6.65	6.55	Performing Asset
3	P. Manga Devi	Daughter-In-Law	ST – Others	27.03.2023	6.66	6.66	Performing Asset
4	P. Aruna	Daughter-In-Law	ST – Others	27.03.2023	9.68	9.98	Performing Asset
			Total		**48.29**	**46.10**	

i) Disclosure on amortisation of expenditure on account of enhancement in family pension of employees of banks (Not applicable to Cooperative Banks)

15. OTHERS

1. INVESTMENTS
The investment portfolio of the Bank is grouped and shown in the Balance Sheet under the following categories. (as on 31.03.2023) The Investments are shown at book value. (Rs. in lakhs)

S.No.	Particulars	2022-23	2021-22
i.	Investments in Government Securities (SLR Investments)	28690.58	27187.36
ii.	Shares investin Cooperatives and other than Cooperatives (Non-SLR Investments)	9794.83	9195.83
iii.	Investment in TMB Deposit with NABARD	117.62	112.17
iv.	Special Deposits with APCOB	1266.73	1193.52
	Total	39869.76	37688.87

2. COST OF DEPOSITS FOR THE YEAR 2022-23 : 6.01%

3. NON-PERFORMING ASSETS (NPAs) (Rupees in Lakhs)

S.No.	Particulars	2022-23	2021-22
i.	Gross NPAs	16183.02	19364.83
ii.	Net NPAs	9623.01	12970.81
iii.	% of Gross NPAs to total advances	4.14	5.63%
iv.	% of Net NPAs to net Advances	2.5	3.84%

4. MOVEMENTS OF NPAs (Rupees in Lakhs)

S.No.	Particulars	2022-23	2021-22
I.	Gross NPAs at the beginning of the year	19364.83	21644.39
ii.	Additions during the year	4313.31	9790.38
iii.	Collections / written off during the year	7495.12	12006.94
iv.	Gross NPAs at the end of the year	16183.02	19364.83

5. MOVEMENT IN PROVISIONS (R

విభిన్న ప్రతిభావంతులకు శుభవార్త

వ్యాపారాల కోసం ప్రభుత్వ రుణాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జాతీయ దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్ హెచ్ ఎఫ్ డి సి) మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులకు చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారికి అనుభవమున్న రంగంలో వ్యాపారానికి పెట్టుబడిగా పెట్టి అభివృద్ధి చెందాలన్నారు. ఉన్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడం కొత్తగా వ్యాపారం ప్రారంభించేందుకు తక్కువ వడ్డీకి ఇవ్వడం జరిగిందని, రుణం సక్రమంగా తిరిగి చెల్లించవలసి ఉంటుందన్నారు.

సహాయ సంచాలకులు జి వి బి జగదీష్ మాట్లాడుతూ ఎన్.ఎఫ్.డి.సి ఇల్లాకు రూ.ఒక కోటి కేటాయించారని, ఇప్పటివరకు లోను మంజూరైన వారు 21 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ. 59 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, విభిన్న ప్రతిభావంతులైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పోలి-సెట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పాలీసెట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఈ నెల 10 వ తేదీన జరగనున్న పాలి-సెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జాతీయ సమాచార కేంద్రం హాల్ లో శుక్రవారం సంబంధిత అధికారులుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విశాఖలోని 28 కేంద్రాల్లో 11569 మంది, భీమిలిలో 6 పరీక్షా కేంద్రాల్లో 950 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షా హాల్ లోనికి 10 గంటల నుండే అనుమతించడం జరుగుతుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఉండేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతి యుతంగా నిర్వహించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లను విద్యా శాఖ నుండి పంపేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద తాగు నీటి సరఫరా ఉండాలని, వైద్య శాఖ వారు ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయాలలో అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికారులకు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాలు నో మొబైల్ జోన్ గా పరిగణించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పోలి-సెట్ కోర్డినేటర్ కె.డి.వి నరసింహారావు, భీమిలి కాలేజ అసిస్టెంట్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, జివియంసి, వైద్య , విద్య , ఏపిఈపిడిసియల్, ఆర్టిసి, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఇందిరానగర్ లో ఉన్న ఆనంద మార్గ ఆశ్రమంలో సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ ప్రభాత రంజన్ సర్కార్(బాబా)102వ జయంతి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆనంద మార్గ సభ్యులు సామూహిక ధ్యానం , భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం వంద మందికి దుప్పట్లు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ మార్గ్ ఆచార్య సౌమ్యానంద అవధూత, సీనియర్ సభ్యులు ఆర్టీసీ రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వై ఎ ఎన్ రాజు,ఆర్ ఎ పాత్రో , వైయస్సార్ రాజు, వై ఎస్ రాజు, చలం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ గా కిషోర్ కుమార్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్ కు రాజమహేంద్రవరం కారాగార సూపరింటెండెంట్ గా అటాచ్ మెంట్ చేస్తూ జైలు శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు.సుమారు ఐదు సంవత్సరాలు విశాఖ జైలు సూపరింటెండెంట్ గా ఎస్.రాహుల్ విధులు నిర్వర్తించారు. ఇప్పటి వరకు విశాఖ జైలు సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించిన ఎస్.రాహుల్ రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతన సూపరింటెండెంట్ గా ఎస్. కిషోర్ కుమార్ ను ఎటాచ్మెంట్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు జైలు వర్గాలు తెలియజేశారు.ఆయన గతంలో విశాఖ సెంట్రల్ జైల్లో జైలర్ గా విధులు నిర్వర్తించారు. విజయనగరం జిల్లా జైలు అధికారిగా పనిచేశారు.ప్రస్తుతం ఆయన నెల్లూరు జైళ్ల శాఖ ట్రైనింగ్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.త్వరలో విశాఖ జైలు సూపరింటెండెంట్ విధులు నిర్వర్తించనున్నారు.

కరప మండలంలో రైతులతో కలెక్టర్ సమీక్ష

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా సుస్థిర ధరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని రైతులు వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆన్నదాతలకు భరోసా కల్పించారు. శుక్రవారం కలెక్టర్ కృతికా శుక్లా.. అధికారులతో కలిసి కరప మండలంలో పర్యటించారు. కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యపు రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కరప రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం భీమన్న కర్ర కాలువను పరిశీలించి కాలువలో ప్రవాహం తీరును పరిశీలించారు. పంట పొలాల్లో అధికంగా చేరిన నీరు సాఫీగా కాలువల ద్వారా బయటకు వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో 65 వేల హెక్టార్లలో వరి సాగు జరిగిందని.. ఇందులో 50% మేర కోతలు పూర్తయినట్లు తెలిపారు. ఈనెల 12 తేదీ నుంచి వర్షాలు కురుస్తున్నాయని ఈ వర్షాలపై ముందే రైతులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని గోదాములకు, ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. పనల మీద ముఖ్యంగా కంకుల మీద పడేటట్లు 5 కిలోల ఉప్పును 100 లీటర్ల నీటిలో కరిగించి ఆ ద్రావకాన్ని పనలు, కంకులపై చల్లడం వల్ల గింజలు పాడవకుండా ఉన్నాయన్నారు. బొండాలు రకం గట్టి వెరైటీ కావడం వల్ల ఆ రకానికి నష్టం జరగలేదన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్.. ఆర్టీకేల ద్వారా మొత్తం ధాన్యాన్ని కొనడం జరుగుతుందని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గిన వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి, పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతుందని అర్హత మేరకు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని.. ప్రత్యేక అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. వర్ష సూచన ఉన్నందున పూర్తిగా పొడి వాతావరణం నెలకొనే వరకు కోతలను వాయిదా వేయాలని కలెక్టర్.. రైతులకు సూచించారు. పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయకుమార్, భీర సరఫరాల డీఎం డి.పుష్పమణి, కరప మండల తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఎంపీడీవో కె.సన్నప్ప తదితరులు ఉన్నారు.

చౌక బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లాలోని కాకినాడ పట్టణంలోని ప్రతాప్ నగర్ సమీపములో ఒక్క వ్యాన్ నెం. AP07 TF 9068 లో పి.డి.ఎస్(చౌక బియ్యం) తో వెళుళ్తుంది అన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో సదరు వ్యాన్ ను అదుపులోకి తీసుకొని తనిఖి చేయగా, సదరు వ్యాన్ నందు 300 బస్తాలలో సుమారు 16.770 మెట్రిక్ టన్నుల బియ్యంను గుర్తించటమైనది, సదరు వ్యాన్ డ్రైవర్ అయ్యిన శ్రీ నప్ప వీరబాబు, చేట్లోలు వారు సదరు బియ్యంను పెద్దాపురం నుండి కాకినాడ సరైన బిల్లులు లేకుండా రవాణా చేయుచున్నారు. సదరు పి.డి.ఎస్(చౌక బియ్యం) వ్యాన్ ఓనర్ అయ్యిన శ్రీ రానంశెట్టి స్వామి అను వారికి చెందినది. సదరు బియ్యం రవాణాకు సంబంధించి సరైన బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అధికారులు, కాకినాడ వారు సుమారు రూ 10,70,800/- లు విలువ గల వ్యాన్ ను మరియు అందులో గల 16.770మెట్రిక్ టన్నుల పి.డి.ఎస్(చౌక బియ్యం)ను సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి, PDS బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న వ్యాన్ డ్రైవరు, ఓనర్ మరియు బియ్యం ఓనర్ మరియు సంబంధిత వ్యక్తుల పై క్రిమినల్ కేసు నమోదు కొరకు కాకినాడ-3 టౌన్ పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనది.

ఈ సందర్భముగా లిజంచార్జ్ రీజనల్ విజిలెన్స్ %ఇ% ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీ కె కుమార్ గారులి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ %ఇ% ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్(చౌక బియ్యం) అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు.

ఈ తనిఖిలలో డి.ఎస్.పి ముత్యాలు నాయుడు, కార్యాలయ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, హెడ్ కానిస్టేబుల్ జీవానందం, కానిస్టేబుల్ లోవకుమార్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో షాదీ తోఫా చెక్కులను పంచిన కలెక్టర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పేద తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేందుకు వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, వై.ఎస్.ఆర్. షాదీ తోఫా అందగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు.వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, వై.ఎస్.ఆర్. షాదీతోఫా కింద ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు రెండవ విడత నిధులు విడుదల చేసిన సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, దివ్యాంగుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు , ముస్లిం మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వై.ఎస్.ఆర్. షాదీతోఫా ద్వారా రెండవ దఫా ఇచ్చిన ఆర్థికసాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. అప్పుల బారిన పడకుండా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. ఈ పథకం బాల్యవివాహాలను నియంత్రించడంతోపాటు కనీస విద్య పదోతరగతి పెట్టడం మూలంగా విద్యావ్యాప్తి, మరోప్రక్క తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ జంటలకు రూ.లక్ష చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు రూ.1.20 లక్షలు, బిసి లకు రూ. 50 వేలు, బిసి కులాంతర వివాహం చేసుకున్నవారికి రూ.75 వేలు, దివ్యాంగులకు రూ. లక్ష 50 వేలు, రిజర్వుడు అయిన భవన కార్మికులకు రూ. 40 వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల తల్లుల ఖాతాలకు, తల్లులులేని ఎడల ఆడపిల్లల ఖాతాలకు నగదును నేరుగా జమచేస్తుందన్నారు.

అనకాపల్లి జిల్లాలో వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు, షాదీతోఫా కింద రెండవ విడత 667 మంది జంటలకు రూ.3 కోట్ల 86 లక్షల 70 వేలు లబ్ధి చేకూరుతుందన్నారు. మొదటి విడతతో కలిసి ఇప్పటివరకు 799 మంది జంటలకు రూ.4 కోట్ల 77 లక్షల 5 వేలు అంద చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ జడ్పీస్ బి.వరాహ సత్యవతి, డి ఆర్ డి ఎ పిడి లక్ష్మిపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, జిఎస్ ఎ ఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి, డి ఎల్ డి వో ఉదయశ్రీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

కశింకోటలో పర్యటించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. కశింకోట మండలం పేరంటాలపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రి అమర్నాథ్కు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రామంలో గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు లబ్ధి పత్రాలను అందజేసి, వారికి మంజూరైన పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను చూసి, వాటి స్థానే కొత్త ఇళ్లు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వపరంగా మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఏకలాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరులో ఎదురవుతున్న సమస్యలను పలువురు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో రామాలయం నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి ఇప్పటికే 10 లక్షలు మంజూరు చేశారు. ఆలయ నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత మరొక ఐదు లక్షల రూపాయలు కూడా ఇస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు.

ఇదిలా ఉండగా పేరంటాలపాలెంలోని ఎంపీపీ స్కూల్ నుంచి నాడు-నేడు కింద అభివృద్ధి చేయాల్సి ఉండగా, స్కూల్లో 25 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నందువలన, ఈ పథకాన్ని ఇక్కడ అమలు చేయలేకపోతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా, దీనిపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.అనంతరం అక్కడ ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి శిమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంతకుముందు 11 లక్షల రూపాయల ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ తర్వాత రైతు భరోసా కేంద్రం ద్వారా 40 శాతం సబ్సిడీతో మంజూరైన పవర్ టిల్లర్స్, దమ్ము యంత్రాలను ముగ్గురు రైతులకు మంత్రి అందజేశారు.

పెదబయలు వద్ద జీపు బోల్తా

పాడేరు: పెదబయలు మండలం గలగండ గ్రామ సమీపంలో గురువారం రాత్రి 11 గంటలకు ఒరిస్సా నుండి 14 మందితో వస్తున్న జీపు బోల్తా. ఈ ఘటనలో జీప్ డ్రైవర్ అక్కడే మృతి,మరో మహిళకు తీవ్ర గాయాలు. స్వల్ప గాయాలతో బయటపడ్డ 12 మంది ప్రయాణికులు. క్షతగాత్రులను పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలింపు.

జేసీని కలిసిన డీవీఎంసీ బృందం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): డివిఎంసి సభ్యులు అనకాపల్లి జిల్లా కొత్త జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి ని ఎస్సీ మురళీకృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతినెల జరిగే పౌర హక్కుల దినోత్సవం పై అలాగే ఎస్సీ ఎస్టీ భూ సమస్యలపై సత్వర పరిష్కారం తీసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని జెసిని కోరారు. ఎస్సీ ఎస్టీ వాడల్లో ఏర్పాటు చేసే పౌర హక్కుల దినోత్సవం

ఆ యా గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసే విధంగా ప్రజలతో పౌర హక్కులపై అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలు చేయాలని అధికారులకు సూచించాలని కోరారు. అధికారులు దళిత వాడలోని పర్యటించాలని,

ముందస్తు సమాచారం ఇచ్చి వారి సమస్యలు అక్కడ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్సీ కె వి మురళీకృష్ణ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పౌర హక్కులు సమావేశాలకు స్టేషన్ హౌస్ ఆఫీసురు హజరయ్యేలా చూడాలని వారు కోరారు. జెసి, ఎస్సి సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిఎంసి సభ్యులు మార్తి అప్పలరాజు, రేబాక మధుబాబు, గంగాధర మరియమ్మయోగిరాజు, మరువాడ ఈశ్వర్ రావు పాల్గొన్నారు.

ఘనంగా మర్రి కామయ్య వర్ధంతి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వేలి మండల న్యూస్ తేదీ 5.05.2023న భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు గిరిజన ఉద్యమ నేత విప్లవ జ్యోతి. గౌరవనీయులు మర్రి కామయ్య వర్ధంతి సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అదివాసి చైర్ పర్సన్ శ్రీమతి పాచి పెంట శాంతకుమారి. అరకు వేలి ఎం.పీ.డీ.ఓ. కార్యాలయం ఎదురుగా ఉన్న గౌరవనీయులు మర్రి కామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా శాంతకు మరి మాట్లాడుతూ. తెల్లదొరలకు గడగడలాడించి. గర్జించి. బ్రిటిష్ వాళ్లకు గుండె ధైర్యంతో తరిమికొట్టిన నేత గిరిజన హక్కులు. చట్టాలు. కోసం గిరిజనులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన విప్లవ జ్యోతి మహనీయుడు చిరస్మరణీయుడని కొనియాడారు. ఆదివాసుల ముద్దుబిడ్డ. గిరిజన స్వాతంత్ర ఉద్యమ నేత. విప్లవ జ్యోతి అడుగుజాడలో అడుగులు వేద్దాం గిరిజన హక్కులు చట్టాలను సంరక్షించుకుందాం అని శాంతకుమారి గిరిజనులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అరకు వేలి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పొంగి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిల్లో రామకృష్ణ, పి. చిన్న స్వామి జంపరంగి వెంకటబాబు తడ బారికి భీమారావు. పొంగి జగ్గారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు పరిష్కార విషయంలో అధికారులు ఏ మాత్రం అలసత్వం వహించకూడదని, అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలని అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మించే విషయంలో లబ్ధిదారులకు అధికారులు సహకరించాలని సూచించారు. . పారదర్శక పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొస్తారని మంత్రి అమర్నాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం తుమ్మపాల గ్రామంలో శ్రీ కనక దుర్గ అమ్మవారి విగ్రహ, కళశ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు.

రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల దాడి

న్యూఢిల్లీ: దేశం కోసం అంతర్జాతీయ వేదికలపై పోరాడిన మహిళా రెజ్లర్లపై బుధవారం అర్ధరాత్రి ఢిల్లీ పోలీసులు దాడికి దిగారు. మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తించారు. వారి దాడిలో రెజ్లర్ దుష్యంత్ తలపగిలింది. మరో రెజ్లర్ రాకేష్ యాదవ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైన వారిద్దరినీ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యుఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని12 రోజులుగా జంతర్ మంతర్ వద్ద దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడటంతో రెజ్లర్లు బస చేసే ప్రాంతంలో నీరు చేరి, సామాగ్రి అంతా తడిచిపోయింది. వారు బస చేసేందుకు మడత మంచాలు (ఫోల్డబుల్ మంచాలు) తెచ్చుకునేందుకు ప్రయత్నించగా, పోలీసులు గందరగోళం సృష్టించారు. ఆ సమయంలోనే ఆప్ ఎమ్మెల్యే సోమనాథ్ భారతి రావడంతో అప్పటికే అక్కడికి చేరుకున్న వందలాదిమంది పోలీసులు ఆందోళనకారులను, మీడియా ప్రతినిధులను ఉతికిపారేశారు. అసభ్య పదజాలంతో దూషించారు. ఢిల్లీ మహిళా కమిషన్ (డిసిడబ్ల్యు) చైర్‌పర్సన్ స్వాతి మాలివల్ జంతర్ మంతర్‌కు చేరుకోగా, ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దురుసుగా ప్రవర్తించారు. ఆమెతోపాటు హర్యానా కాంగ్రెస్ ఎంపి దీపేందర్ హుడా, ఆప్ ఎమ్మెల్యే సోమనాథ్ భారతిలను పోలీసులు అరెస్టు చేశారు. మహిళ మీడియా ప్రతినిధులను, రైతు సంఘాల నేతలను అరెస్టు చేశారు.

గీతా ఫొగాట్ ఆగ్రహం

గురువారం జంతర్ మంతర్ వద్ద భారీ స్థాయిలో పోలీసులను మోహరించారు. అనేక ఆంక్షలు పెట్టారు. రెజ్లర్లకు మద్దతుగా జంతర్ మంతర్‌కుచేరుకున్న వారినినిర్బంధించి అరెస్టు చేశారు. రెజ్లర్ గీతా ఫొగాట్‌ను కర్నాల్ బైపాస్‌పై ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఢిల్లీలో ప్రవేశించకుండా తనను అడ్డుకున్నారని ఆమె ట్వీట్ చేశారు. సింఘూ సరిహద్దు వద్ద రైతులను అరెస్టు చేసి బవానా సెక్టార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రెజ్లర్లకుబాలీవుడ్ నటి గౌహర్ ఖాన్ మద్దతు తెలిపారు.

ఢిల్లీ పోలీసులు మద్యం తాగి అసభ్య ప్రవర్తన

ఢిల్లీ పోలీసులు ఏకల దాకా మద్యం తాగి తమను దుర్భాషలాడుతూ అసభ్యంగా ప్రవర్తించారని మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేష్ ఫొగాట్ ఆవేదన వ్యక్తం చేశారు. "నన్ను మగ పోలీసులు దుర్భాషలాడి చుట్టూ నెట్టారు. మమ్మల్ని చంపాలనుకుంటే చంపండి. ఈ రోజు చూడ్డానికి మేం దేశం కోసం పతకాలు సాధించామా? మేం తిండి కూడా తినలేదు. మహిళలను దుర్భాషలాడే హక్కు ప్రతి పురుషుడికీ ఉందా? ఈ పోలీసులు తుపాకులు పట్టుకున్నారు. వారు మమ్మల్ని చంపగలరు" అని ఫేలర్‌త్న అవార్డు గ్రహీత వినేష్ ఫొగాట్ కన్నీరు పెట్టుకున్నారు. "వర్షం కారణంగా పరుపులు తడిసిపోయాయి. మడత మంచాలు తీసుకొస్తుండగా, పోలీసులు అనుమతించలేదు. మద్యం మత్తులో ఉన్న పోలీసు ధర్మేంద్ర రెజ్లర్ వినేష్ ఫొగట్‌ను దుర్భాషలాడాడు. మాతో గొడవకు దిగాడు" అని మాజీ రెజ్లర్ రాబిన్ పేర్కొన్నారు.

మా పతకాలు, అవార్డులు తిరిగి ఇచ్చేస్తాం

"మా రెజ్లర్ల పట్ల ఇలాగే వ్యవహరిస్తే, మేం పతకాలను ఏమి చేస్తాం? దీనికి బదులుగా సాధారణ జీవితాన్ని గడుపుతాం. అన్ని పతకాలు, అవార్డులను తిరిగి ఇచ్చేస్తాం" అని ఒలింపిక్ కాంస్య పతక విజేత బజరంగ్ పునియా, వినేష్ అన్నారు.

రెజ్లర్లను వేధించే బదులు బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

రెజ్లర్లపై ఢిల్లీ పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పేర్కొంది. నిరసనకారులను వేధించే బదులు నేరుగా హోంమంత్రి అమిత్ షా అధ్వర్యంలోని ఢిల్లీ పోలీసులు బిజెపి, డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని హితవు పలికింది. బేటీ బచావో నినాదం పక్కకు వెళ్లిపోయిందని పేర్కొంది. దేశంలోని రెజ్లర్లు, రైతులు, జర్నలిస్టులు, యువతను అరెస్టు చేయడం దేశంలో కొత్త విప్లవానికి నాంది పలుకుతుందని రైతు నేత రాకేష్ తికాయత్ ఎద్దేవా చేశారు. రెజ్లర్లపై క్రూరమైన దాడి వారి నిరసనను విధ్వంసం చేసే కుట్రకు పరాకాష్ట అని డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపి ఎఎ రహీం అన్నారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బ్రిజ్ భూషణ్‌ను వెంటనే కటకటాల వెనక్కి నెట్టాలని డిమాండ్ చేశారు.

రెజ్లర్లపై అమానుష ప్రవర్తనకు కేజ్రీవాల్, మమత, రాహుల్ ఖండన

అంతర్జాతీయ వేదికలపై దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టిన రెజ్లర్లపై రాత్రిపూట ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరు సిగ్గు చేటని, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ సిఎంలు అరవింద్ కేజ్రీవాల్, మమతాబెనర్జీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మహిళా రెజ్లర్లకు మద్దతుగా మార్చ్ చేపట్టిన ఢిల్లీ యూనివర్శిటీ విద్యార్థినుల పట్ల ఢిల్లీ పోలీసులు అన్యాయంగా ప్రవర్తించిన తీరు బాధాకరమని, కలవరం కలిగిస్తోందని ఎన్‌సిపి అధినేత శరద్ పవర్ పేర్కొన్నారు.

రెజ్లర్ల పిటిషన్‌పై ముగిసిన సుప్రీం విచారణ

మహిళా రెజ్లర్ ఫిర్యాదులపై డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో సుప్రీంకోర్టు గురువారం విచారణను ముగించింది. తదుపరి ఉపశమనం కోసం ఫిర్యాదుదారులు అధికార మేజిస్ట్రేట్ కోర్టు లేదాఢిల్లీ హైకోర్టును సంప్రదించవచ్చని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణను వర్చువేళంచాలని ఫిర్యాదుదారుల తరపు న్యాయవాది కోరగా, ధర్మాసనం నిరాకరించింది.

శ్రీకాకుళంలో తోఫా విడుదల

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): పేద కుటుంబాల్లో వెలైమ్మల వివాహాలకు అండగా నిలిచే వైస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో సీఎం వైఎస్ జగన్ శుక్రవారం నగదు జమ చేశారు. ఈ మేరకు జనవరి-మార్చి త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న 12,132 మంది లబ్ధిదారులకు రూ.87.32 కోట్ల ఆర్థిక సాయాన్ని తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి జమ చేశారు.

శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాజీ డిప్యూటీ సిఎం, పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ త్రికేశ్ లత్కర్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, సుడా చైర్ పర్సన్ కోరాడ ఆశాలత గుప్తా, కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్ అందవరపు సూరిబాబు, డిఆర్ఏ పిడి విద్యాసాగర్, ఏపీడి వాసుదేవరావు తదితరులున్నారు.

గాజువాకలో బాపట్ల నేతలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చెరువు జమ్ములపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ త్రిశక్తి దేవాలయం నందు సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వచనాలు అందుకొన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దయాళ్‌నగర్ వినాయక ఆలయ వార్షికోత్సవం

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 74 వ వార్డు పరిధి దయాల్ నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ సంపత్ వినాయక ఆలయం 40వ వార్షికోత్సవ వేడుకలతోపాటు నూతనంగా గజ స్థంభ పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలందరిపై సంపత్ వినాయక ఆశీస్సులు ఉండాలని అన్నారు. గత 40 ఏళ్లుగా ఆలయ వార్షికోత్సవం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవాన్ని కడల పండగగ నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులను సభ్యులను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలాపు రెడ్డి, అరిపాక సంతోష్, రావాడ అప్పల రాజు, కే సాంబమూర్తి, బోర దుర్గారావు, సీకు రమణ, పవన్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమ్మ కాటికి.. నాన్న జైలుకి, మాకు దిక్కెవరు

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): క్షణకావేశంలో తండ్రి చేసిన తప్పుడు తమను అనాధలుగా చేసిందని గాలిమానువీది గ్రామంలో ఈ మధ్య జరిగిన నాటు తుపాకి తో భార్య ను కాల్చి చంపిన సంఘటనలో అనాధలుగా మిగిలిన చిన్నారులు మాకు దిక్కెవరు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే జి కే వీధి మండలం మొండి గెడ్డ పంచాయతీ కోటకొండ సమీప గాలి మానువీది గ్రామంలో బార్యా భర్తలు గబులంగి విజయ, రామచంద్ర రావు లు చిన్నపాటి ఘర్షణ పడ్డారు. దీంతో కోపోద్రిక్తుడైన రామచంద్ర రావు మద్యం సేవించి నిద్రిస్తున్న బార్య విజయ ను ఇంట్లో ఉన్న నాటు తుపాకి తో కాల్చి చంపిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనతో విజయలక్ష్మి మరణించగా, రామచంద్ర రావు జైలు పాలయ్యాడు.దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాధలుగా మిగిలారు. ఇలా ఎందుకు జరిగిందో తెలియక, అమ్మా, నాన్న లేని ఆ ఇంట్లో బిక్కు బిక్కు బిక్కుమంటూ, ఓదార్చే వారు లేక ఏమి చేయాలో పాలుపోక అయోమయ స్థితిలో తమకు దిక్కెవరు అని ఆ చిన్నారులు దీనంగా చూస్తున్న చూపులు ప్రతి ఒక్కరినీ ఆలోచింప చేస్తున్నాయి. మధ్య సేవనం, క్షణికావేశం,

విచక్షణ కోల్పోయి తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయి అనడానికి గాలిమానువీది ఘటనే ఉదాహరణ.

సమసమాజ దార్శనికుడు కారల్ మార్క్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా మేధావి, మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ 205వ జయంతి సభ సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయంలో జరిగింది. కారల్ మార్క్స్ చిత్రపటానికి సిపిఎం నాయకులు గంటా శ్రీరామ్, బి.ఉమామహేశ్వరరావులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణలు మాట్లాడుతూ కారల్‌మార్క్స్ కార్మికులు, శ్రామికులు వెట్టి చాకిరి, శ్రమ దోపిడి నుంచి విముక్తి పొందేలా సమ సమాజ స్థాపనకు కృషి చేసిన సమాజ దార్శనికుడు కారల్ మార్క్స్ అని అన్నారు. ప్రపంచంలో ఉన్న కార్మికులను, కర్షకులను పెట్టుబడిదారులు, భూస్వాములు ఏ విధంగా తమ శ్రమను దోచుకుంటున్నారో సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి కారల్‌మార్క్స్



అన్నారు. పీడితులకు ఒక దారి చూపిన మహోన్నత వ్యక్తి అన్నారు. ప్రపంచంలో కార్మికులను పెట్టుబడిదారులు ఏ విధంగా మోసం చేస్తున్నారో వారి శ్రమను ఏ విధంగా దోచుకుంటున్నారో, పెట్టుబడిదారుల సంపద ఏ విధంగా పోగుపడుతోందో క్యాపిటల్ బుక్‌లో వివరించారని తెలిపారు. 170 సంవత్సరాల కిందట రాసిన పుస్తకం ఇప్పటికీ అనేక మంది దానిని చదువుతూ ప్రపంచంలో జరుగుతున్న ఆర్థిక సంక్షోభాల నుంచి ఎలా బయటపడాలో పెట్టుబడిదారులు కూడా ఆ పుస్తకాన్ని అధ్యయనం చేస్తున్నారని తెలిపారు. మానవ సంబంధాలు అన్నీ ఆర్థిక సంబంధాలే అని చెప్పిన మేధావి మార్క్స్ అని తెలిపారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న గొప్ప విప్లవవీరుడు మార్క్స్ అని కొనియాడారు. కమ్యూనిస్టులకు దిశా నిర్దేశం కోసం కమ్యూనిస్టు ప్రణాళికను మార్క్స్ ఏంజెల్స్ రచించిన పుస్తకమే ఇప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతానికి ఉపయోగపడుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, సిపిఎం నాయకులు కె.ఈశ్వరరావు, బి.నూకప్పారావు, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం యువజన సర్వీసు శాఖ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో పాతపట్టులోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు మాదకద్రవ్యాలు దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ హీరో సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నాయుడు గారు హాజరై విద్యార్థిని విద్యార్థులకు చెడు వ్యసనాలకి బానిసలు కాకుండా ఏ విధంగా ఉండాలి అనేదానిపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే వర్సనాలిటీ డెవలప్మెంట్ మీద కూడా విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ అయిన తర్వాత ఏమేం కోర్సులు చేస్తే బాగుంటుంది ఏమేమి ఎగ్జామ్స్ రాస్తే జాబ్స్ వస్తాయి అని కూడా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బివి ప్రసాద్ రావు, సీఈఓ , %హెంతీజ్% ,కాలేజి ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ వారి సిబ్బంది టూరిజం ఆఫీసర్ శ్రీ నారాయణ రావు గారు అలాగే యువజన సర్వీసుల శాఖ సూపరింటెండెంట్ శ్రీ ఎల్ ఎల్ నాయుడు గారు హాజరై వారికి అవగాహన కల్పించడం జరిగింది.

జోరుగా పర్యటిస్తున్న పరుచూరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు జీవీఎంసీ 80వ వార్డు వల్లూరు గ్రామం జనసైనికుల ఆహ్వానం మేరకు మరిడిమాంబ తల్లి పండుగలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భాస్కరరావు కి గ్రామ జనసైనికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గోపాలపురం గ్రామం వెంకటరమణపేట లో, కొండుపాలెం గ్రామంలో , కశింకోట మండలం పరవాడపాలెం గ్రామాలలో జనసైనికుల వివాహ శుభకార్యాలలో పాల్గొన్నారు. అనంతరం నాల్గవ రోజు జనసేన ప్రజాబాట లో భాగంగా 84వ వార్డు రింగ్ రోడ్ లో శ్రీచైతన్య స్కూల్ పరిధి లో ఉన్న కాలనీలు మరియు అపార్ట్మెంట్లలో ప్రతీ ఇంటికి వెళ్లి జనసేన కరపత్రాలు అందజేసి ఎన్నికల్లో జనసేన పార్టీ కి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా యువత మరియు మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేసిన సచివాలయ వ్యవస్థ

వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.శుక్రవారం మండలంలో శ్రీనివాసాచార్యులుపేట గ్రామంలో సుమారు 40 లక్షల నిధులతో గ్రామ సచివాలయం సుమారు 21.80 లక్షల నిధులతో రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమానులేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి దూరమైందన్నారు. సంక్షేమ పాలనలో పార్టీలకతీతంగా అర్హులైన కుటుంబాలకు సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నుండి రైతుకు భరోసా కల్పిస్తూ సేవలందిస్తున్నారనార్రు రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగేళ్లలో 65 లక్షల మందికి పింఛన్లను అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ ప్రతి నెల అర్హులైన వారి ఇంటి గడపకే పెన్షన్లను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి బెం%శి%డి గోవిందరావు, పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, స్థానిక నాయకులు గురుగుబెల్లి ప్రభాకర్ రావు, వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

విజయనగరంలో కల్యాణమస్తు , షాదీ తోఫా నిధుల విడుదల

విజయనగరం: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా కింద జనవరి, మార్చి - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి , జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాస రావు జిల్లాలోని లబ్ధిదారులకు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును అందజేశారు.

ఈ పథకం క్రింద జిల్లాలో మొత్తం 764 మంది జంటలకు 4.36 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది. వీరిలో బి.సి కులానికి చెందినవారు 694 మంది, ఓ.సి లో ఒకరు, ఎస్.సి కులానికి చెందిన వారు 63, ఎస్.టి లో 6 గురు లబ్ధి పొందారు . వీరిలో వికలాంగులకు చెందినవారు 10 మంది , కులాంతర వివాహం చేసుకున్నవారు 31, మైనారిటీలు 3 , ఒకే కులానికి చెందిన జంటలు 720 మంది ఉన్నారు.

ఎస్.సి , ఎస్.టి , మైనారిటీ జంటలకు ఒక లక్ష రూపాయల చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్.సి, ఎస్.టి లకు లక్షా 20 వేల చొప్పున, బి.సి లకు 50 వేలు, బిసి కులాంతర వివాహం చేసుకున్న వారికి 75 వేలు, వికలాంగులకు లక్ష 50 వేలు, రిజిస్టర్ అయిన భవన కార్మికులకు 40 వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల తల్లుల ఖాతాలకు, తల్లులు లేని యెడల ఆడపిల్లల ఖాతాలకు నగదును నేరుగా జమ చేస్తుంది.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పి.డి కల్యాణ చక్రవర్తి, డి.ఎల్.డి.ఓ నిర్మల కుమారి, సోషల్ వెల్ఫేర్ డి డి రత్నం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో నియామక ఉత్తర్వులు ఇచ్చిన కలెక్టర్

పార్వతీపురం: నైపుణ్యాభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన 22 మంది అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్లేస్ మెంట్ ఆర్డర్ లు అందించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో శుక్రవారం అభ్యర్థులకు అఫర్ లెటర్లు అంద జేశారు. శిక్షణ పూర్తి చేసుకున్నందుకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. నైపుణ్యం మెరుగు పరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు. స్వంత కాలిపై నిలబడాలని ఆయన సూచించారు. ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తేవాలని, ఉపాధి కోసం ఎదురు చూసే వారికి స్ఫూర్తిగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యూ. సాయి కుమార్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యాలను మెరుగుపరిచి వారికి ఉపాధి బాటలు వేసేలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ అడుగులువేస్తోందన్నారు . ఇందులో భాగంగా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి, ఎం.ఆర్ నగరం, పార్వతీపురం స్కిల్ హబ్ లో ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ కోర్స్ లో 28 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, అందులో 22 మంది విశాఖపట్నంలో గల అరెనా ఇంజనీరింగ్ అండ్ సర్వే సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎంపిక అయ్యారని చెప్పారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్, సర్టిఫికెట్స్ అందచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

పోలీసెట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా జరిగే పాలిసెట్ ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని, తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం తన ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి పరీక్షను సజావుగా జరిపించాలని సూచించారు. వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలకు సరిపడా ఆర్టీసీ బస్సులు నడపాలని, వైద్యపరమైన సదుపాయాలు సమకూర్చుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు.

షెడ్యూల్ ప్రకారం పాలీసెట్ - 2023 ప్రవేశ పరీక్ష ఈ నెల 10వ తేదీ ఉదయం 11.00 నుంచి 01.00 గంటల వరకు 30 కేంద్రాల్లో జరుగుతుందని డీఆర్వో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 9,342 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి సాంకేతిక పరికరాలు తీసుకురావొద్దని, సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ - 2023 కో-ఆర్డినేటర్ జె. ఆశారాణి మాట్లాడుతూ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జె. ఆశారాణి, విద్యుత్, ఆర్టీసీ, పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్లు, ఇతర లైజెన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎగ్జామినేషన్ సెక్షన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుప్రసిద్ధ నవలా రచయిత బలివాడ కాంతారావు వర్ధంతి (మే 6)

బలివాడ కాంతారావు సుప్రసిద్ధ తెలుగు నవలా రచయిత. ఈయన ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలోని మడపాం అనే గ్రామంలో జన్మించారు. భారత సైన్యంలో వివిధ కేడర్లలో పనిచేశారు. వీరు 38 దాకా నవలలు రాశారు. ఇంకా 400 కథలు, 5 నాటికలు, రేడియో నాటికలు రచించారు. ఏ దశలోనూ ప్రమాణాలపై రాజి పడలేదు. ఆయన గుణగణాలైనటువంటి నిజాయితీ, నిక్కచ్చితనం, జాలి, దయ, కరుణ మొదలైనవి ఆయన రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయనకి తెలుగు, ఇంగ్లీషే కాక బెంగాలీ, ఒరియా కూడా వచ్చు. బలివాడ కథలన్నీ 'చదువు-ఆగు-ఆలోచించు-సాగు ' అన్న మిత్రనమ్మితంగా, ఆత్మీయంగా పాఠకులని స్వాగతిస్తాయి, వారి సంస్కారోన్నతికి దోహదం చేస్తూనే ఉంటాయి. అయినప్పటికీ, కాంతారావు గారి కథా శిల్పంలో అత్యంత విలువైన గుణం నిరాడంబరత. కథలో వెల్లడి చేయనక్కరలేని దాన్ని పాఠకులకి వదిలేసి, వెల్లడి చేసినదానికి సంభావ్యతని, బెచిత్యాన్ని సిద్ధింపచేస్తాయి. ఈయన రచన దగ పడిన తమ్ముడు నేషనల్ బుక్ ట్రస్ట్ వారు అన్ని భారతీయ భాషలలోకి విడుదల చేసారు.1972లో పుణ్యభూమీ నవలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది.

1986లో వంశధార నవలకు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాలు లభించాయి.

సాహిత్యంలో కాంతారావు గారు చేసిన సేవలకు గుర్తింపుగా 1988లో గోపీచంద్ అవార్డు

1993లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లా శాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకటశివయ్య సాహితీ సత్కారం అందుకున్నారు.

1996లో కళాసాగర్ మద్రాసు వారి విశిష్ట పురస్కారం,రావి శాస్త్రి స్మారక పురస్కారం

1998లో విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించిన బలివాడ కాంతారావు కథలు కథా సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి.

అనేక సాహితీ సంస్థలు పలు సందర్భాలలో వీరిని సత్కరించాయి. బలివాడ కాంతారావు గారి రచనలపై ముగ్గురు సిద్ధాంత వ్యాసాలను రాసి పి.హెచ్.డి. డిగ్రీలు, కొందరు ఎం.ఫిల్ డిగ్రీలు సంపాదించారు. వీరు మే 6, 2000 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

VAIBHAVA FOODS

పచ్చ అవకాయ.....	రూ. 900/
Kaya Avakaya.....	రూ. 700
దోస అవకాయ.....	రూ. 500/-
మామిడి ముక్కల పచ్చడి...	రూ. 600/-
ఆవకాయ	రూ. 600/
మాగాయ	రూ. 700/-
టొమాటో	రూ. 500/-
పులిహోర ఆవకాయ	రూ. 500/-
గోంగూర....	రూ. 600/-
నిమ్మకాయ..	రూ. 600/-
పండుమిర్చి....	రూ. 500/-
చింతకాయ....	రూ. 600/-
Chintha thokku.....	రూ. 450/
ఉసిరి ఆవకాయ.	రూ. 500/-
ఉసిరి తొక్క పచ్చడి..	రూ. 600/-
కాకరకాయ ఆవకాయ..	రూ. 500/-
Drumstick Avakaya	రూ. 500/-
టమోటా పండు మిర్చి.	రూ. 500/-
అల్లం	రూ. 500/-
మామిడి అల్లం	రూ. 500/-
కందిపొడి	రూ. 600/-
ఇడ్లీ పొడి...	రూ. 600/-
కరివేపాకు పొడి...	రూ. 600/-
చారుపొడి...	రూ. 600/-
కారపుపొడి.....	రూ. 600/-
సాంబార్ పొడి.	రూ. 600/-
పల్లీల పొడి.....	రూ. 600/-
వెల్లుల్లికారం.....	రూ. 600/-
Putnala పప్పుపొడి..	రూ. 600/-

షిప్పింగ్ అదనము..
స్వయముగా చేస్తాము.
అన్నీ ఇంటినుంచే చేసి పంపుతాం.
నిల్వ ఉండటానికి రసాయనాలు కానీ రంగులు కానీ కలపం.
ఎటువంటి వివాదాలు లేవు.
ఎప్పటికప్పుడు చేస్తాము.
Most trusted brand in the market..
మా అడ్రస్..
వైభవ ఫుడ్స్,
102, మిథిలా apts, vv నగర్,
కూకట్ పల్లి,
హైదరాబాద్.500072.
ఇవి కాకుండా ఇంకా ఏ pickle or powder కావాలన్నా చేసి ఇవ్వగలం.
ఫోన్ నంబర్. 7032752421

అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తూరు, సత్యనారాయణపురం, పిసినికాడ గ్రామాల్లో 3 కోట్ల 41 లక్షలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అమర్నాథ్ పిసినికాడ గ్రామంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఒక గ్రామానికి కోటి రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించామని అన్నారు. గ్రామాల్లో సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్డు, సీసీ డ్రెన్స్ ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలు మేరకు చేపడుతున్నామన్నారు. ఇంటింటికి కొలాయికి 75 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించమన్నారు. గ్రామస్తులు స్థలాన్ని చూపిస్తే 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపాన్ని నిర్మించి ఇస్తామన్నారు. గ్రామ సర్పంచ్ ఎల్లపు వెంకట రమేష్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ గెలిచిన అనంతరం గ్రామస్తులు సత్తమ్మ తల్లి అమ్మవారికి మొక్కు లో భాగంగా మంత్రి అమర్నాథ్ రాకుతో నేడు గ్రామంలో ప్రారంభోత్సవాలతో పాటు పండగ ఏర్పాట్లు చేయడం జరిగిందని గ్రామంలో అందరికీ విందు కూడా ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలపై వివరించగా మంత్రి అమర్నాథ్ రెండు పంచాయతీలుగా రెవెన్యూను వేరుచేసి త్వరలోనే రెండు ప్రాంతాల సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. ముందుగా సత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించేసుకొని పది లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని నిధులు మంజూరు చేసినట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మల్ల బుల్లి బాబు, ఎంపీపీ గొర్లి నూరిబాబు, జడ్పీ వైస్ చైర్మన్ బి శెట్టి వరహా సత్యవతి, ఎంపీటీసీ మొల్లేటి హైమా శివాజీ, జోగా నాగమణి నాగేశ్వరరావు, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖలో పనిచేసి రిటైరైన కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అనకాపల్లి ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు విత్తనాల. పోతురాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ డిపోలో సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ.పి ఎఫ్ 95 ప్రకారం కనీస పెన్షన్ 9వేలు రూపాయలు యివ్వాలి,అలాగే రిటైర్డ్ కార్మికులు భార్య భర్త కు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ లక్జ రి బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలి. కార్మికులు కు ఆరోగ్య శ్రీ వర్తింప చెయ్యాలి, ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీ ప్రకారం కార్మికులు కు యిల్లు కట్టింది యివ్వాలని డిమాండ్ చేశారు.సమావేశం లో సంఘం కార్యదర్శి యం శంకర్, సహాయ కార్యదర్శి ఎన్. వి. సత్యనారాయణ, కోశాధికారి మామిడి. విష్ణు, ప్రచార కార్యదర్శి వి. లక్ష్మణ రావు, సభ్యులు వివి. రెడ్డి, పి. సత్యారావు, సి. హెచ్. చంద్ర శేఖర్, గణేష్, జి ఎస్. పి రావు, ఎన్. ఎస్. ఆర్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ హాస్పిటల్ పై దుష్ప్రచారం తగదు

ఎంపీ తనయుడు డాక్టర్ యశ్వంత్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్టీఆర్ హాస్పిటల్ లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే యత్నంలో ఎంపీ నిధులతో అధునాతన సదుపాయాలతో ఎన్టీఆర్ హాస్పిటల్ కి అంబులెన్స్ ఏర్పాటు చేస్తే అది నిధులు దుర్వినియోగం ఏవిధంగా అవుతుందో చెప్పాలనిఎంపీ డాక్టర్ బి వి సత్యవతి తనయుడు డాక్టర్ యశ్వంత్ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తన పార్టీ మెప్పు కోసం సెల్ఫీల కోసం సెల్ఫీల పిడియోస్ కొరకు ఏం మాట్లాడుతున్నారో తెలియటం లేదన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం బురద చల్లడం, ఎంపీ సత్యవతి పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అమె చేస్తున్న సేవలు పట్ల విశ్వాసం ఉందన్నారు. హాస్పటల్లో అంబులెన్స్ వినియోగిస్తున్నట్టు పేషంట్ల వివరాలతో సహా రికార్డులు ఉన్నాయన్నారు. సెల్ఫీల కోసం హాస్పిటల్ పై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కరోనాలో మెరుగైన వైద్య నదుపాయాల సైతం అందించామని అప్పుడు మాజీ ఎమ్మెల్యే ఎక్కడున్నారని ప్రశ్నించారు. అంబులెన్స్ లో కనీసం ఆయనకు ఏ వైద్య పరికరాలు ఉంటాయో తెలుసా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో కరోనాలో ఎంపీ నిత్యం హాస్పిటల్ సందర్శించి మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేశారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పలు కంపెనీలు రెండు ఆక్సిజన్ ప్లాంట్ ల ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎన్టీఆర్ హాస్పిటల్ ఆక్సిజన్ కొరత సమస్య శాశ్వతంగా పరిష్కారం అయింది అన్నారు.ప్రస్తుతం వైద్య సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారని తెలిపారు.

నాయుడుపాలెంలో గణపతి హెూమం

పరవాడ,(విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ,నాయుడు పాలెం గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం 5వ వార్షిక ఉత్సవం సందర్భంగా శనివారం పీఆర్వో శ్రీను ఆధ్వర్యంలో గణపతి హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మ 12 గం లకు గుడి వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు ప్రజలు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరుతున్నారు.

చింతపల్లిలో ఇదేం కర్మ కార్యక్రమం

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): పూర్ణచంద్రరావు అధ్యర్యంలో వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మండలంలోని చిన్న గెడ్డ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అందిస్తున్నామంటూ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించిందన్నారు. రాష్ట్రం పురోభివృద్ధి సాధించాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు .చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తద్వారా ప్రజలంతా సుఖిక్షంగా, నిత్యవసర సరుకుల ధరలు అదుపులో ఉండేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దూరి రామకృష్ణ, షేక్ భాసిం పల్లి, అధిక సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పున్నమి భక్తులతో కిటకిటలాడిన సింహాచలం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రఘు ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన నాక్ ఏ ప్లస్ గ్రేడ్ గుర్తింపు లభించినట్లు విద్యాసంస్థల వైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. గత నెలలో కళాశాలను సందర్శించిన నాక్ నిపుణుల బృందం రెండు రోజులపాటు కళాశాలలో మౌళిక వసతులు, మానవ వనరులు, ప్రయోగశాలలు వంటివి ప్రత్యక్షంగా పరిశీలించి అత్యుత్తమ ర్యాంకును అందించాయన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు కళాశాలకు చేరాయని రఘు విద్యా సంస్థల వైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. శుక్రవారం ఉదయం మేహాలయ హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇప్పటికే రఘు ఇంజనీరింగ్ కళాశాల ఆటానమస్ గుర్తింపు,ఎన్ బీఏ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయని, ప్రస్తుతం నాక్ ఏ ప్లస్ గుర్తింపుతో కళాశాల ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్నట్లు స్పష్టమయ్యాయన్నారు. నాక్ 4.0 స్కేల్ పై తమ కళాశాలకు 3.35 మార్కులను పొంది, ఏ ప్లస్ గ్రేడిని సాధించిందన్నారు.

కళాశాలలో అభివృద్ధి చేసిన అడ్వాన్స్డ్ లేబరేటరీ, ఎలక్ట్రిలాంజ్, ఇన్నోవేషన్ స్టూడియో, బిఎస్ఎస్ఎస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్, అడ్వాన్స్డ్ మానుపాక్చరింగ్ ఫెసిలిటీ, అడ్వాన్స్డ్ కోడింగ్ ఫెసిలిటి వంటివి నాక్ నిపుణుల బృందం ప్రత్యక్షంగా పరిశీలించి ప్రశంసించడం జరిగిందన్నారు. నాక్ నిపుణులు కరికులం, టీచింగ్-లెర్నింగ్, రిసెర్చ్-ఇన్నోవేషన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్-లెర్నింగ్ రిసోర్సెస్, స్టూడెంట్ సపోర్ట్ ప్రోగ్రామ్స్, గవర్నెన్స్-లీడర్షిప్, ఇనిస్టిట్యూషన్ వేల్యూస్-బెస్ట్ ప్రాక్టీసెస్ అనే ఏడు అంశాలపై క్షున్నంగా పరిశీలన జరిపి ఈ గుర్తింపును అందించిందన్నారు. కంప్యూటర్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలోని నాలుగు రీసెర్చ్ సెంటర్లు జెనస్ టీ యూ గుర్తింపును సైతం కలిగి ఉన్నాయి.

అత్యున్నత ప్రమాణాలతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ, నూతన విద్యా విధానంలో సూచించిన విధంగా దేశానికి విలువైన మానవ వనరులుగా యువతను తీర్చిదిద్దే దిశగా రఘు విద్యా సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. అత్యుత్తమ నిపుణులైన బోధన సిబ్బంది, అంతర్జాతీయ ప్రమాణాలతో మౌళిక వసతులు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పనచేస్తూ పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. విజయ కుమార్, అకాడమిక్ సమన్వయకర్త డాక్టర్ పి. శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమరసత సేవ ఫౌండేషన్ సమావేశం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం సమరసత సేవా ఫౌండేషన్ విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం పరవాడ రామాలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ ధర్మప్రచారక్ మాట్లాడుతూ ప్రతి దేవాలయం కేంద్రంగా వైశాఖ శుద్ధ బుద్ధ పౌర్ణమి సందర్భంగా సామూహిక హారతి కార్యక్రమం దేవాలయం కేంద్రంగా చేసుకుని గ్రామంలో వున్న ప్రజలు అందరూ దేవాలయం లో వచ్చి సామూహిక హారతి ఇవ్వాలని అన్నారు. ఏకాదశి కి గ్రామంలో వున్న ప్రజలు దేవాలయం దగ్గరకు వచ్చి నగర సంకీర్తన గ్రామం చుట్టూ చేయాలని. దేవాలయం కేంద్రంగా ధార్మిక జుట్టు ఏర్పాటు చేసుకోవాలని. గ్రామంలో భక్తి భావాలు . గ్రామం ప్రజలు కలుపుకొని దైవ కార్యములు పై అవగాహన పెంపొదించాలని, నెలలో ఒకసారి యైు హనుమాన్ చాలిసా చెయాలి. మే 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఇంటింటి ధర్మ ప్రచారం చేయాలని సమరసత సేవ ఫౌండేషన్ నిర్ణయించారని తెలిపారు. అనంతరం కరపత్రాలు, స్టిక్కర్లు ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు రెడ్డి రవణమ్మ, పైల సరోజినీ, పార్వతి, నూకాలమ్మ ధార్మిక జుట్టు సభ్యులు పైల పాలునాయుడు, పైల సీతారామ్, జంగాల నాగేశ్వరరావు, సారధి, వానపల్లి సూరిబాబు, పరవాడ లోవరాజు, వానపల్లి అప్పారావు, బొడ్డు గంగరాజు, సిద్దనాద దేముడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా నగదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 80 వార్డ్ అంబేద్కర్ నగర్ 23వ సచివాలయంలో శుక్రవారం గవరపాలెం వాస్తవ్యులు పిల్లా సూర్య ప్రకాష్ రావు భార్యకు గౌరీ కి వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా అంత్యక్రియలు నిమిత్తం పదివేల రూపాయలు నగదు 80వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కరరావు అందజేశారు. ఇటీవల సూర్య ప్రకాశ రావు మృతి చెందారు. మృతిని కుటుంబానికి వైయస్సార్ భీమా ద్వారా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది, దాంట్లో భాగంగా అంత్యక్రియలు నిమిత్తం పదివేల రూపాయలు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు. కర్రి శివుడు, కర్రి మోది నాయుడు, పాలిమేర అదిబాబు, కర్రి కృష్ణ, కొణతాల శ్యామ్, కర్రి ఈశ్వరరావు, విల్లూరి శేఖర్, అడ్రీస్ సెక్రటరీ జి సతీష్, వెల్ఫేర్ సెక్రెటరీ బి ఈశ్వరరావు, వాలంటీరీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా దేవి వార్షికోత్సవంలో బుద్ధ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక నిదానంద్ రెడ్డి పార్కు సెంటర్ వద్దనున్న శ్రీ లలితా పంచాయతన దేవాలయం 12వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ ను చదరం వెంకటరావు శాలువా తో సత్కరించి శ్రీ లలితా దేవి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేగుల సత్యనారాయణ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు బుద్ధ కుమార్, బుద్ధ సత్యనారాయణ, ఆడారి శ్రీనాద్, బొడ్డేడ రాము, కర్రి ఓం శివ, మల్ల జగన్నాధ రావు, దాడి నాగేశ్వరరావు ,శ్రీమతి బుద్ధ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మణిభూషణ్‌కు బ్రహ్మకుమారీల సత్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు డిజిటల్ వీడియోస్ నిర్వహణ లో టీవీ టూరిజం ద్వార ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్న చిత్రాలను నిర్మిస్తున్న సంస్థ అధినేత ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ కు డైరెక్టర్స్ డే సందర్భంగా ప్రపంచం లో అత్యున్నత రాజయోగ సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం తరుపున జరిగిన వేడుకల్లో భాగంగా గౌరవ అతిథి శ్రీ వి ఈశ్వరయ్య రిటైర్డ్ హై కోర్ట్ చీఫ్ జస్టిస్ మరియు రాజయోగిని శివలీల మరియు రామేశ్వరి అక్కయ్య సమక్షం లో వందలాదిమంది బ్రహ్మకుమారి, కుమారుల మధ్య స్థానిక గాజువాక సెంటర్ లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చేతులమీదుగా దర్శకుడు డాక్టర్ మణి భూషణ్ , ఎడిటర్ నీరజభూషణ్ దంపతులకు " ది లెజెండ్ డైరెక్టర్ " అవార్డు తో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన సభలో డైరెక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితం లో తాను నేర్చుకున్నది , సంపాందించినది , సాధించినది అన్ని కూడా సమాజ హితానికి ఉపయోగిచిననాడే జన్మ సార్థకత అవుతుంది . మనిషి మహానుభావుడిగా మారాలంటే ఉత్తమైన మార్గం సేవ , మానవత్వం , ప్రేమ. ఎవరైతే ప్రేమను పంచుతారో వారు సమాజం పట్ల భాద్యతనెరిగి ప్రవర్తిస్తారు, వారే చిరస్థాయిగా ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తారు. అలాంటి ఎన్నో అజరామరమైన సేవలు అందిస్తూ, ప్రపంచం లో ఆధ్యాత్మిక శోభను నలుదిశలా వ్యాప్తి చేసేందుకు కృషి చేస్తున్న, మహిళల చే నిర్వహించబడుతున్న ప్రముఖ సంస్థ ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం మౌంట్ అబూ వారు నా జీవితప్రయాణం లో గత 25 సంవత్సరాలుగా చేస్తున్న విభిన్న సేవలను , పొందిన రాష్ట్ర ప్రభుత్వ , జాతీయస్థాయి , జిల్లా స్థాయి అవార్డులను గుర్తించి , ఎన్నో లక్షు చిత్రాల ద్వార ప్రజలకు సమాజాన్ని పరిచయం చేస్తూ , దార్శనికుడిలా పనిచేసే అవకాశం ఇచ్చిన, విశాఖ ప్రజల ఆశ్శీసులు మరియు ప్రపంచ పర్యాటకుల ద్వార పొందిన మన్ననలను గౌరవించి, మరింత గురుతర భాద్యతను సమాజం పట్ల పెంచేలా చేసిన " ది లెజెండ్ డైరెక్టర్ " అవార్డు ఎంతో మానసిక ధైర్యాన్ని , నమ్మకాన్ని , ఆనందాన్ని పంచిది అని, ప్రతిఒక్కరు సమాజం ఒకకుటుంభం గా భావిస్తే అంతా సంతోషమయం అవుతుందని అలాంటి వసుధైక కుటుంబం బ్రహ్మకుమారీస్ సంస్థ అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య గారికి , శివలీల , రామేశ్వరి అక్కయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు .

ఈ కార్యక్రమం లో సీఈటి సీతారామ స్వామి , హీరో ఆదిత్యభూషణ్ తదితరులు హాజరయ్యారు.

విశాఖలో కళ్యాణమస్తు చెక్కులు విడుదల

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని వైయస్సార్ కళ్యాణమస్తు - వైయస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అనంతరం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా రూ.2,33,55,000 మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేసారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మాట్లాడుతూ వైయస్సార్ కళ్యాణమస్తు - వైయస్సార్ షాదీ తోఫా రెండవ విడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 383 మంది జంటలకు రూ.2.34 కోట్ల మేరకు లబ్ధి జరిగిందన్నారు. 40వేల రూపాయిలు భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్న పిల్లలు కూడా గత ప్రభుత్వంతో పోల్చుకుంటే ఈ ప్రభుత్వం నగదు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకునే వారు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. బాలికలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు తప్పక నిండి ఉండాలన్నారు. అర్హులై ఉండి ఇంకా ఎవరికి అయినా లబ్ధి చేకూరకపోతే, జూన్ నెలలో కాని డిసెంబరు లో కాని నమోదు చేసుకుంటే ఖచ్చితంగా అర్హులైన వారందరికి ఈ పథకం అందేలా చూస్తామన్నారు. ఈ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత సచివాలయం లో అధికారులకు తెలియజేసినట్లు అయితే వారు వెంటనే పరిష్కరిస్తారన్నారు .

ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ పిల్లల చదువు ఇంటికి వెలుగు, ఇల్లాలి చదువు వంశానికే వెలుగు అనే మాటలు స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అన్నారు. అన్ని సామాజిక వర్గాల పేదల సంక్షమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేద కుటుంబాలకు చెందిన బాలికలకు విద్యను అందించడానికి, బాల్య వివాహాలను నిరోధించడానికి నిధులు సహాయపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో డిసియంఎస్ చైర్ పర్సన్ పల్లా చిన్నతల్లి, నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్లా సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇంచార్జి పూర్ణిమ దేవి, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ చిత్రంగా" వాడు ఎవడు". డైరెక్టర్ బాబ్బిలి శ్రీనివాస్ , రాజశ్రీ పాణిగ్రహీలకు సన్మానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మే 4న డైరెక్షన్ డే గా ప్రకటించారు, సీనియర్ సినీ దర్శకులు యాద్ కుమార్ పర్యవేక్షణలో స్థానిక సింధూర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ ఏడాదిలో విడుదలైన వాడు ఎవడు,,, చిత్రానికి గాను ఆయా చిత్రాల దర్శకులను సత్కరించారు,, వాడు ఎవడో చిత్రం విజయవంతమైన చిత్రంగా ప్రకటించి ఆ దర్శకుడు అయిన బొబ్బిలి శ్రీనివాసరావుని. ఈ కథ మాటలు పాటలు స్క్రీన్ ప్లే అందించిన రాజశ్రీ పాణిగ్రహీణి. స్టార్ మేకర్ సత్యానంద్ ,డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మరియు ఏసిబీ ఖాన్. దర్శకులు యాద్ కుమార్ చేతులు మీదుగా దుస్సాలుగులతో సత్కరించి ఉభయులను సత్కరించి పూలమాల అంకితములు చేసి ..అందమైన జ్ఞాపికను అందజేశారు, ఈ సందర్భంగా బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం విజయవంతమైనందుకు ఆనందదాయకమని.. సమాజ శ్రేయస్సుకు కుటుంబం అంతా కలిసి చూడవలసిన చిత్రాలను నిర్మిస్తానని అన్నారు.. ఎంతోమంది హీరోలను సినీ పరిశ్రమకు అందించిన. స్టార్ మేకర్ లంక సత్యానంద్ మాట్లాడుతూ దాసరి గారితో తన పరిచయాలను వివరించారు. మరియు వాడు ఎవడు సినిమా విజయవంతమైనందుకు. తన దర్శకత్వ ప్రతిభ కనబరిచిన. డైరెక్టర్ . డైరెక్టర్ శ్రీనివాసరావుని సతీమణి. పాణిగ్రహణి. లకు పొగడ్తలతో ముంచెత్తారు. ఉత్తరమైన కార్యక్రమం నిర్వహించిన యాద్ కుమార్ తన శిష్యుడని. సినిమాలను సీరియల్ లను షార్ట్ ఫిలిం లను.నాటక రచయితలను,, ఆయా విభాగాల వారిగా ఎంచుకొని సత్కరించడం మహా ఆనందదాయకమని అన్నారు... సీనియర్ సినీ నటుడు "బాబు దేవు" మాట్లాడుతూ .. నేటి సమాజ రుగ్మతలను దూరం చేసే విధంగా. ఆధారంగా నిర్మించిన ఈ చిత్రంలో యదార్థ సంఘటనల ఆధారంగా నిర్మించిన ఈ చిత్రంలో తనకి లెంత్ క్యారెక్టర్ ఇచ్చినందుకు.. విజయవంతమైన చిత్రంలో నటించినందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ దర్శక నిర్మాతలకు. కదా మాటలు పాటలు అందించిన శ్రీమతి పాణిగ్రహకు కళాభివందనాలు తెలియజేశారు.. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీ మా వ్యవస్థాపక అధ్యక్షులు ఏ ఎం ప్రసాద్. వాణిశ్రీ బిరుదంకితురాలు శివజ్యోతి.. సినీ నటులు, రవితేజ. బాబుదేవ్... రవి నాగు.. సినీ నటి దర్శకురాలు రాజేశ్వరి.. సినీనటి "శాంతి.." నాటక నాటక గ్రంథకర్త బాదం గిరి సాయి. హాస్య ప్రియ కామెడీ క్లబ్.. రంగారావు.. సీనియర్ నటులు నాంచారయ్య . సినీ నేపథ్యగాయులు పి వెంకట్ రహస్య చిత్ర దర్శకులు శివశ్రీ.. ఏపీ మా,,,,,, "మాజ "అధ్యక్షుడు కృష్ణ కిషోర్ . తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో శృతిమించి ప్రవర్తిస్తే ఈ సెక్షన్లు అమలు చేయవచ్చు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఐటీ ఆక్ట్ 2000ఐటీ ఆక్ట్ సెక్షన్ 66ఎపీసీ సెక్షన్ 292సెక్షన్ 354A 354D (నిర్యయ చట్టం) సెక్షన్ 499సెక్షన్ 66D ట్రోల్ చేసే వారి కోసం.. సోషల్ మీడియా లో శ్రుతి మించి ప్రవర్తిస్తే

1 ట్రోలింగ్ (ఆడవారి మీద అసహ్యకర, అసభ్య, జోకులు చేయడం.వారి పేర్లు pics కి పెట్టడం).

2. డిపమేషన్లి (ఆడపిల్లలు లేదా పెళ్లి అయిన వారి ని కామెంట్ చేస్తూ పోస్ట్ పెట్టడం.. వారి కుటుంబ ప్రతిష్ట ను దెబ్బ తీసేలా కామెంట్స్ చేయడం.. పరువు నష్టం కలిగించడం).

3. స్టాకింగ్ (ఆడవారిపై అభ్యంతరకర కామెంట్స్ చేయడం, పోస్టు పెట్టడం.)

ఈ పై 3 పనులకు పాల్పడిన వారు.. వారి స్నేహితులైనా.. సన్నిహితులైన.. బంధువులైనా ఐటీ ఆక్ట్ 2000 ప్రకారం నేరస్థులు గా పరిగణింపబడుతారు.

ఐటీ ఆక్ట్ సెక్షన్ 66 ప్రకారం పనిష్మెంట్ ఫర్ వయోలాషన్ ఆఫ్ ప్రైవసీ కింద.. నిర్యయ చట్టం లోని సెక్షన్ 354 A, 354D ప్రకారంహారాస్మెంట్ వయా ఎలెక్ట్రానిక్ కమ్యూనికేషన్ ప్రకారం నేరం...

సోషల్ మీడియాలో అసభ్యకర ఫొటో షేర్ చేస్తే..?

1. ఐపీసీ సెక్షన్ 292 కింద శిక్షార్హులవుతారు. ఈ సెక్షన్ ప్రకారం అసభ్యకరమైన అంశాన్ని వీడియో, ఫొటో, టెక్స్ట్ ఏదైనా సరే షేర్ చేస్తే 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది. అదే ఇలాంటి పని మళ్లీ చేస్తే అప్పుడు ఏకంగా 5 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది.

2. ఏదైనా మతాన్ని, వర్గాన్ని కించపరుస్తూ కామెంట్, పోస్ట్ పెడితే..? ఇలాంటి విషయాల్లో ఐటీ చట్టం కింద కేసు పెడతారు. దానితో పాటుగా మతానికి సంబంధించిన అంశం గనక అయితే 295 సెక్షన్ పెడతారు. ఒక వేళ ఇలాంటి విషయాల్లో అవతలి వారి పరువుకు భంగం కలిగితే సెక్షన్ 499 కింద కూడా కేసు పెడతారు.

3. అనుమతి లేకుండా వేరే వ్యక్తి ఫొటో వాడితే..? అవతలి వ్యక్తి అనుమతి లేకుండా ఎవరైనా అతని/ఆమె ఫొటోను వాడుకుంటే ఐటీ చట్టం సెక్షన్ 499 కింద కేసు పెడతారు. ఫొటోను వాడారు కనుక చీటింగ్ కేసు పెడతారు. అలాగే మార్ఫింగ్ చేస్తే అదనపు కేసులు పెట్టేందుకు అవకాశం ఉంటుంది.

4. నకిలీ ప్రొఫైల్ క్రియేట్ చేస్తే..? ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో నకిలీ ప్రొఫైల్స్ ఎక్కువగా క్రియేట్ చేస్తుంటారు. అయితే ఇలా చేస్తే సెక్షన్ 499 కింద కేసు పెడతారు. అలాగే ఐటీ చట్టం సెక్షన్ 66డి కింద కూడా కేసు పెడతారు. చాలా మంది తాము ఏమేం చేస్తున్నా అది ఎవరికీ తెలియదు అని అనుకుంటున్నారు. అయితే అది తప్పు. ఎందుకంటే ఇంటర్నెట్‌లో ఎవరు ఏం చేసినా అది రికార్డెడ్‌గా ఉంటుంది. ఎవరైనా ఏ తప్పు చేసినా దాన్ని బాధితులు ఫిర్యాదు చేస్తే పోలీసులు, సైబర్ నిపుణులు తేలిగ్గా ట్రాక్ చేయగలుగుతారు.

ఫోన్ లేదా కంప్యూటర్ ఏది వాడినా అందులో ఇంటర్నెట్ ఓపెన్ చేస్తే దానికి ఉండే ఐపీ అడ్రస్‌ను వారు ట్రాక్ చేస్తారు.

? సోషల్ మీడియాలో మనం పెట్టె పోస్టులు వేరేవర్ని భాదించనివి అయితే మీకు ప్రాబ్లం ఉండదు.

దయచేసి పోస్ట్స్ కామెంట్స్ పెట్టేటప్పుడు కాస్త జాగ్రత్త తీసుకోండి.

లైట్ గా తీసుకుంటున్నారులే అని అనుకోండి, భాదితులు కంప్లెంట్ ఇస్తే ఉన్న జాబ్స్ పాయి బెయిల్ కూడా రాని విధంగా ఉంటుంది.

మీరు పోస్ట్ డిలీట్ చేసినా సరే అంతకుముందు అతను / ఆమెతో జరిగిన ఒక సంభాషణ చాలు కేసు బుక్ చెయ్యడానికి.

క్యాన్సర్ విజేతలకు హెచ్‌సిజి ఆసుపత్రిలో సన్మానం

ఉచితంగా 6నెలలు మెమోగ్రామ్ పరీక్షలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ప్రాణాంతకమైనటువంటి క్యాన్సర్ వ్యాధి ఎదుర్కొని ఆరోగ్యంగా జీవిస్తున్న క్యాన్సర్ వ్యాధి విజేతలకు అరిలోవ హెల్త్ సిటీ లో ఉన్న హెచ్ సి జి ఆస్పత్రి శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం తమ ఆసుపత్రిలో 40 ఏళ్ళు పైబడిన మహిళలకు ఉచితంగా మెమోగ్రామ్ క్యాన్సర్ పరీక్షను ఆరు నెలల పాటు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ సన్మాన ఉత్సవంలో విశాఖ వార్డ్ ఎసిపి చుక్క శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సాధారణ వ్యాధుల కంటే క్యాన్సర్ వ్యాధి చాలా భిన్నమైనదని దీని నుండి బయట పడాలంటే వైద్యంతోపాటు రోగికి ఆత్మస్థైర్యం కావాలన్నారు. హెచ్ సి జి ఆసుపత్రి లో రోగులతో వైద్య బృందం స్నేహపూర్వకంగా మమేకమై ఆత్మస్థైర్యాన్ని అందిస్తున్నట్లు ఇక్కడ వైద్యం పొందిన క్యాన్సర్ విజేతలు పేర్కొనడం చాలా గొప్ప విషయం అన్నారు. అనకాపల్లి డి.ఎస్.పి మల్లా మహేష్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్మెంట్ స్పెషల్ సెక్రటరీ టి ఎస్ ఎన్ మూర్తి, ఆస్పత్రి మెడికల్ అనకాలజిస్ట్ డాక్టర్ సాంకేత్, అన్కాలజిస్ట్ డాక్టర్ విజయ అదిత్య ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాన్సర్ విజేతలకు మెమెంటో, పుష్పగుచ్చాలు ఇచ్చి సన్మానించారు.

రోడ్లపై, కాలనీలలో వ్యర్థాలను శుభ్రపరచండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగర వీధులలో, కాలనీలలో, రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు లేకుండా నిత్యం శుభ్రపరచాలని, ప్రతి ఇంటి నుండి నిత్యం విభజించిన వ్యర్థాలను సేకరించి క్లాప్ వాహనాల ద్వారా తరలించే ప్రక్రియ జరపాలని జివిఎంసి కమీషనర్ సి ఏం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-5లో గల వార్డు నెం. 54, జల్లా పరిశ్రమల కేంద్రం పరిసర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ పర్యటనలో కమీషనర్ ముందుగా జల్లా పరిశ్రమల కేంద్రం పరిసరాలలో, రోడ్ల విభాగినిలలో పడవేసి వున్న వ్యర్థాలను గమనించి ఆ వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ త్రిమూర్తులను ఆరా తీశారు. జిల్లా పరిశ్రమ కేంద్రం లోపల వున్న పరిసర ప్రాంతాలలో రోడ్ల పరిశుభ్రత, శానిటేషన్ పనులను జిల్లా పరిశ్రమ కేంద్రం కార్యాలయం వారే నిర్వహిస్తున్నారని కమీషనర్ కు శానిటరీ ఇన్స్పెక్టర్ తెలియజేయగా, ఈ రోజు సాయంత్రానికి పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్ర పరచాలని, ఇకపై జిల్లా పరిశ్రమ కేంద్రమే అచ్చట పరిశుభ్రత పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్ కు కమీషనర్ ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ యూనిఫారం లేకుండా విధులు నిర్వహిస్తునందుకు కమీషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. యూనిఫారం లేకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లు వార్డులలో విధులు నిర్వహిస్తే ఇకపై సహించేది లేదన్నారు. అనంతరం పరిసరాలలో వున్న పార్క్ మూసివేసి ఉన్నందున, అక్కడ వున్న వాకర్స్ ను పార్క్ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సమీపంలో నిర్వహిస్తున్న టిఫిన్ బండి వద్ద వ్యర్థాలను గమనించి, బహిరంగంగా వ్యర్థాలను పడవేయరాదంటూ డస్ట్ బిన్నులను ఏర్పాటు చేసుకోవాలని వారికి సూచించారు.

ఈ పర్యటనలో ఎఎంఒహెచ్ డాక్టర్ రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు శానిటరీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు! శుభమస్తు!! అవిఘ్నమస్తు!!!

బ్రాహ్మణ సంక్షేమ వేదిక

Regd. No. 389/20

బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో కనీసం వెయ్యిమంది బ్రాహ్మణ వధూవరుల వివాహాలు నిశ్చయం చెయ్యాలనే దృఢసంకల్పం తో బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను భారీఎత్తున నిర్వహించ బోతున్నది. బ్రాహ్మణ వధూవరులందరు తమ వివరాలను నమోదు చేసుకొని, కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయగలరు.

తేది: 02.07.2023

M కన్వెన్షన్స్, మేడిపల్లి, ఉప్పల్ డిపో దగ్గర, హైదరాబాద్

వధూవరులు ఈ క్రింది లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చును

https://forms.gle/rJ3ZGWd2MbawnpML7

ఇతర వివరాల కోసం: Ph: 9059550280 / 9346581865

www.bsvedika.com Email: bsvts111@gmail.com

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.